

నేటి దినపత్రిక

# సూర్య

ఉత్తరాంధ్ర

బుధవారం 3-1-2024 పేజీలు6

విశాఖ - అనకాపల్లి - అల్లూరి - మన్యం

విజయనగరం శ్రీకాకుళం


## సత్యవరంలో జగనన్న

# ఫేజ్ 2 టు ఆరోగ్య సురక్ష

- ప్రారంభించిన శాసనసభ్యులు ధర్మాన కృష్ణదాస్



నరసన్నపేట జనవరి 2 (మేజర్ న్యూస్): నరసన్నపేట మండలం నరసన్నపేట 2 సచివాలయం పరిధి సత్యవరం గ్రామంలో మంగళవారం జగనన్న ఆరోగ్య సురక్ష ఫేజ్ 2 వైద్య శిబిరాన్ని ప్రారంభించిన మాజీ ఉప ముఖ్య మంత్రి నరసన్నపేట సీనియర్ శాసనసభ్యులు ధర్మాన కృష్ణదాస్, ప్రజలందరూఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, ఆరోగ్యమే మహాభాగ్యము అనే నినాదంతో ముందుకు సాగుతున్న ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రజా ఆరోగ్యం కోసం రూపొందించిన ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ఆరంగి మురళీధర్, జెడ్పీటీసీ చింతు అన్నపూర్ణ రామారావు, పొందర కార్పొరేషన్ చైర్మన్ రాజాపు అప్పన్న, సుడా చైర్మన్ కోరాడ చంద్రభూషణ గుప్త, నరస న్నపేట మేజర్ పంచాయతీ సర్పంచ్ బురల్లి శంకర్, జెసీఎస్ కన్వీనర్ సురంగి నర్సింగ రావు, మండల పార్టీ అధ్యక్షులు లుకలాపు రవి, ఉపాధ్యక్షులు బగ్గు రమణయ్య, అటవీ శాఖ డైరెక్టర్ బొబ్బాది ఈశ్వరరావు, తోట భార్గవ్ కనపల అరవింద్, వార్డు సభ్యులు సీర లక్ష్మీనారాయణ, ఇప్పిలి నీలం తదితరులు పాల్గొన్నారు.

## దాడి'కి సీఎం అనేక

# అవకాశాలు ఇచ్చారు

ఆయనే వాటిని తిరస్కరించారు

దాడి వీరభద్రరావు రాజీనామాపై

మంత్రి అమర్‌నాథ్ కామెంట్స్



# వైసీపీపై 'దాడి'

కుటుంబం, అనుచరగణంతో నేడు టీడీపీలోకి

అనకాపల్లి టికెట్ ఆశించి భంగపడ్డ వీరభద్రరావు

సొంత గూటిలోనే అదృష్టం పరీక్షించుకోడానికి రెడీ





**విశాఖపట్నం, జనవరి 2, మేజర్‌న్యూస్ :**ఏపీకి ఎన్నికల వేళ అధికార పార్టీ వైసీపీకి బిగ్ షాక్ తగిలింది. గత వారంలో ఎమ్మెల్సీ వంశీకృష్ణ, బ్రాహ్మణ కార్పోరేషన్ మాజీ ఛైర్మన్ సీతంరాజు సుధాకర్‌లు రాజీనామా సంగతి మరువక ముందే మరో కీలక నేత దాడి వీరభద్రరావు రాజీనామా చేశారు. ఎన్నికల్లో మరో సారి విజయం సాధించాలని జగన్ నేతృత్వంలోని అధికార పార్టీ వైసీపీ స్పీడును పెంచింది.. కూడికలు, తీసివేతలతో పలు నియోజకవర్గాల్లో మార్పులు.. చేర్పులు చేస్తోంది. ఈ తరుణంలో వైసీపీకి బిగ్ షాక్ తగిలింది.. కీలక నేత, ఉమ్మడి విశాఖ జిల్లాలో గట్టి పట్టు ఉన్న నేతగా ముద్ర పడ్డ మాజీ మంత్రి దాడి రాజీనామా చేశారు. అనకాపల్లి టికెట్ ఆశించిన ఆయనకు నిరాశ ఎదురవడంతో.. పార్టీని వీడారు. తన రాజీనామా లేఖను సీఎం జగన్‌కు పంపించారు. తనకు టికెట్ రానందుకే దాడి వీరభద్రరావు ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. వాస్తవానికి దాడివీరభద్రరావు అనకాపల్లి టికెట్‌ను ఆశించారు. అయితే టికెట్ దక్కే అవకాశం లేకపోవడంతో పార్టీ మారాలని భావించారు. ఈ క్రమంలో తన కార్యకర్తలతో తాజాగా అనకాపల్లిలో కీలక సమావేశం నిర్వహించారు. తన నిర్ణయంపై కార్యకర్తలతో చర్చించారు. పార్టీలో తనకు గుర్తింపు లేదని వీరభద్రరావు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలోనే మిగతా 2లో

ఉమ్మడి విశాఖలో వైసీపీ సమన్వయకర్తల మార్పు

# గొల్ల బాబూరావు, శెట్టి పాల్గుణ ఔట్

➜పాడేరు ఎంపీ నియోజకవర్గ సమన్వయకర్తగా భాగ్యలక్ష్మి➜అరకు సమన్వయకర్తగా జి.మాధవి ➜పాడేరు నుంచి మత్సరాస విశ్వేశ్వరరాజు ➜పాయకరావుపేట సమన్వయకర్తగా .కంబాల జోగులు➜అనకాపల్లి నుంచి కొత్త ముఖం భరత్‌కుమార్





**విశాఖపట్నం, జనవరి 2, మేజర్‌న్యూస్:**ఉమ్మడి విశాఖ జిల్లా నుంచి నాలుగు అసెంబ్లీ, ఒక ఎంపీ నియోజక వర్గాలకు సమన్వయకర్తలుగా నియమిస్తూ వైసీపీ అధిష్టానం మంగళవారం ప్రకటన విడుదల చేసింది. ఎమ్మెల్యేలుగా ఉన్న వారిని కాదని మరీ నిర్ణయం తీసుకుంది. దీంతో వైసీపీలోని కొన్ని వర్గాలు ఏమనుకున్నా పార్టీ అధిష్టానమే ఫైనల్‌గా చెప్పుకునేందుకు ఈ ప్రయత్నం చేసినట్టు ఆ పార్టీలోని కొన్ని వర్గాలు అంటున్నాయి. పాడేరు ఎంపీ నియోజక వర్గ సమన్వయకర్తగా కొట్టగుల్లి భాగ్యలక్ష్మిని ఎంపిక చేశారు. ఈమె ఇప్పటి వరకూ పాడేరు అసెంబ్లీ ఎమ్మెల్యేగా కొనసాగారు. ఎంపీ గా ఉన్న గొడ్డేటి మాధవిని అరకు నియోజక వర్గ సమన్వయకర్తగా నియమించారు. ఇప్పటి వరకూ అరుకు సమన్వయకర్తగా ఉన్న మిగతా 2లో

## సైకో సీఎం కారణంగానే

# మహిళలపై అఘాయిత్యాలు

యువతి గ్యాంగ్ రేప్ ఘటనలో పోలీసుల నిర్లక్ష్యం

టీడీపీ మహిళా అధ్యక్షురాలు వంగలపూడి అనిత



విశాఖపట్నం, జనవరి 2, మేజర్‌న్యూస్ :గ్రేట్ సైకో సీఎం జగన్మోహన్ రెడ్డి కారణంగానే మహిళలపై అఘాయిత్యాలు పెరుగుతున్నాయని రాష్ట్ర తెలుగు మహిళా అధ్యక్షురాలు వంగలపూడి అనిత అన్నారు మంగళవారం జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జరిగిన విలేఖరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ నా అక్కలు చెల్లెమ్మలు అంటుంటాడు కానీ మహిళలపై అఘాయిత్యాలకు అడ్డుకట్ట వేయలేకపోతున్నాడని ఎద్దేవా చేశారు. వైసీపీ అధికారం చేపట్టిన తర్వాత రాష్ట్రంలో రికార్డ్ స్థాయిలో లక్షా 40 వేలకు పైగా కేసులు నమోదయ్యాయని, ఇంకా నమోదు కాని కేసులు అనేకం ఉన్నాయి అని మండిపడ్డారు. ఒడిశాకు చెందిన దళిత మైనర్ బాలికపై గ్యాంగ్ రేప్ జరిగిందని ఆమె తల్లిదండ్రులతో పొట్ట చేత పట్టుకొని విశాఖ వచ్చిందని చెప్పారు. పోలీసులు నిర్లక్ష్యం కారణంగానే ఆ బాలిక గ్యాంగ్ రేప్‌కు గురైందని ఆ విషయం పోలీసులు మీడియాకి గాని, మహిళా సంఘాలకు సమాచారం చెప్పలేదని, ఎందుకు గోప్యంగా ఉంచుతున్నారని ప్రశ్నించారు. ఈ ఘటనకు సంబంధించి పోలీసుల తీరుపై చాలా అనుమానాలు వ్యక్తమవుతున్నాయన్నారు. నాల్గవ పట్టణ పోలీసు స్టేషన్ కి వెళ్లిన మీడియాను ఎందుకు తప్పుదారి పట్టించారని ప్రశ్నించారు. సుమోటో గా కేసు నమోదు చేశామని మహిళా కమిషన్ ప్రకటించడం వెనుక ఆంతర్యం ఏంటని నిలదీశారు. ఎందుకు ఇప్పటివరకు బాధితురాలిని మహిళా కమిషన్ చైర్మన్ పరామర్శించలేదని ప్రశ్నించారు. రాష్ట్రంలో గత నెలలో 40 కేసులు నమోదయ్యాయని చెప్పారు. ఇప్పటికే రాష్ట్రంలో గంజాయి, డ్రగ్స్ విచ్చలవిడిగా దొరుకుతున్నాయని, అయితే డీజీపీ మాత్రం ఏమి లేదని అసత్య ప్రచారం చేస్తున్నారన్నారు. ఇలాంటి ఘటనకు డీజీపీ సిగ్గు పడాలన్నారు. సీఎం తీసుకొచ్చిన దిశ కు చట్టబద్ధత తీసుకురాలేక పోయావు అని ఎద్దేవా చేసారు. జగన్ చేతకాని తనానికి నేను సిగ్గు పడుతున్నానని, నిజంగా దిశ యాప్ పై అవగాహన ఉంటే గ్యాంగ్ రేప్ మిగతా 2లో

# రూ. 5.62 కోట్లతో అడ్వాన్స్ సైన్స్ అండ్ టెక్నాలజీ మ్యూజియం

కైలాసగిరిపై మంత్రి అమర్నాథ్ శంకుస్థాపన -ఈ మ్యూజియంతో విశాఖకు మరింత ఖ్యాతి

విశాఖపట్నం, జనవరి 2, మేజర్‌న్యూస్ :పర్యాటక మణిహారంగా పేర్గాంచిన కైలాసగిరిపై నిర్మించనున్న అడ్వాన్స్ సైన్స్ అండ్ టెక్నాలజీ మ్యూజియంకు రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ మంగళవారం శంకుస్థాపన చేశారు. అనంతరం మంత్రి అమర్నాథ్ మాట్లాడుతూ రూ. 4. 69 కోట్ల కేంద్ర నిధులు, 93. 80 లక్షల రూపాయల సైన్స్ సిటీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ నిధులతో అత్యాధునికమైన మ్యూజియం నిర్మాణాన్ని కైలాసగిరిపై నిర్మించనున్నారని చెప్పారు. పర్యాటక ప్రాంతమైన విశాఖ నగరానికి ఈ మ్యూజియం తలమానికంగా నిలవబోతోందని ఆయన అన్నారు. సంవత్సర కాలంలో ఈ మ్యూజియం నిర్మాణాన్ని పూర్తిచేసి వివిధ రాష్ట్రాల నుంచి విశాఖకు వచ్చే పర్యటనకు కొత్త ఎట్రాక్షన్ గా తీసుకురానున్నామని తెలియజేశారు. సహజసిద్ధ అందాల నగరమైన విశాఖ నగరాన్ని 30 ఏళ్లుగా అనేక హంగులు కల్పిస్తున్నామని, ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఈ ప్రాంతాన్ని మరింత సుందరీకరించాలన్న ఆలోచనతో ఉన్నారని మిగతా 2లో





# పంజాబ్ సీఎంను కలిసిన మంత్రి అమర్నాథ్

విశాఖపట్నం, జనవరి 2,మేజర్‌న్యూస్ :పంజాబ్ రాష్ట్ర ముఖ్యమంత్రి భగవంత్ మాన్ ను రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ మంగళవారం మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. స్థానిక ఓ హోటల్లో బస చేసిన ముఖ్యమంత్రి భగవంత్ మాన్ ను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తరపున మంత్రి అమర్నాథ్ మర్యాదపూర్వకంగా కలిసి జ్ఞాపికను అందజేశారు. కొద్ది సేపు ముచ్చట్లు చెప్పుకున్నారు.

# నగర అభివృద్ధికి ప్రాధాన్యం

- రెవెన్యూ శాఖా ధర్మాన ప్రసాదరావు



శ్రీకాకుళం, డిసెంబర్ 2, మేజర్‌న్యూస్: నగర అభివృద్ధికి ప్రాధాన్యం ఇస్తున్నామని, రానున్న కాలంలో మరిన్ని పనులు చేపట్టేందుకు సిద్ధంగా ఉన్నామని రెవెన్యూ శాఖామాత్యులు ధర్మాన ప్రసాదరావు అన్నారు. రూ.45.6 లక్షల తో నిర్మించిన సీసీ రోడ్, డ్రైన్ లు ప్రారంభించారు. కొత్తగా వేసిన 664 మీటర్ల సీసీ రోడ్డు ప్రారంభించారు. ఎల్బీఎస్ కాలనీ లో రూ.9.61 లక్షల వ్యయంతో నిర్మించిన సీసీ రోడ్డు ను, దమ్మల వీధిలో రూ. 15.80 లక్షల వ్యయం తో నిర్మించిన సీసీ రోడ్, గుజరాతీ పేటలో రూ.20 లక్షల వ్యయంతో నిర్మించిన సీసీ రోడ్, డ్రైన్ లను ప్రారంభించారు.- ఆదివారంపేటలో రూ.19.80 లక్షల వ్యయంతో నిర్మించిన మున్సిపల్ ఎలిమెంటరీ స్కూల్ బిల్డింగ్ ప్రారంభించారు. అనంతరం మంత్రి ధర్మాన మాట్లాడుతూ, జగన్ మోహన్ రెడ్డి పాదయాత్రలో ఇచ్చిన మాట ప్రకారం ఇవాళ మూడు వేల రూపాయల పెన్షన్ ను అందిస్తున్నాం.అలానే పేదవారికి ప్రాధాన్యం ఇస్తూ పలు పథకాలు అమలు చేస్తున్నాం. 75 ఏళ్ల గా వెనుక బడిన వర్గాలకు చేయూత ఇస్తున్నాం. ఎన్నికల కోసం చేసింది కాదు ఇది. ఎన్నికైన మొదటి రోజు నుంచి అమలు చేస్తున్నాం. కొన్ని విపక్ష శ్రేణులు విమర్శలు చేశాయి. 14 ఏళ్ళు అధికారంలో ఉంటూ ఎందుకు చేయలేదు. కానీ అదే విపక్ష నాయకులు ఇవాళ ఎన్నికలు సమీపిస్తున్న సందర్భాన వైఎస్సార్సీపీ ప్రభుత్వం కన్నా ఎక్కువ ఇస్తాం అంటున్నారు. ఇది పచ్చి మోసం.ప్రజల డబ్బు వృథాచేస్తున్నాం అన్నారు. ఇప్పుడు మా కన్నా ఎక్కువ ఇస్తాం. ఎక్కువ ఆర్థిక లబ్ధి చేకూరుస్తాం అని ప్రధాన ప్రతిపక్ష నాయకులు నారా చంద్రబాబు నాయుడు అంటున్నారు. ప్రజల జీవన ప్రమాణాలు పెంచేందుకు ప్రభుత్వాలు కృషి చేయాలి. ఆ పనే మన ప్రభుత్వం చేసింది. చదువు మాత్రమే సమాజాన్ని మారుస్తుంది..అంతరాలు తగ్గించి,పేద,ధనిక మిగతా 2లో

# జిల్లా స్థాయి ఇళ్ల స్థలాల మంజూరు కమిటి ఏర్పాటు

జర్నలిస్టుల ఇళ్ల స్థలాలకు 220 దరఖాస్తులు-2024 జనవరి 6 తో ముగియనున్న ఆన్ లైన్ గడువు-నిర్ణీత గడువులోగా ఆన్ లైన్ లో దరఖాస్తులు చేసుకోవాలని జర్నలిస్టులకు సూచన.-జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి

విజయనగరంబ్యూరోజనవరి,2: (మేజర్ న్యూస్ )జర్నలిస్టుల ఇళ్ళ స్థలాల మంజూరు కోసం జిల్లా స్థాయి కమిటీ ని వేస్తూ జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి ఉత్తర్వులు జారీ చేసారు. జిల్లాలో జిల్లా స్థాయి కమిటి ఏర్పాటు అయిందని, జిల్లా ఇన్ చార్జ్ మంత్రి ఛైర్ పర్సన్ గా, జిల్లా కలెక్టర్, జిల్లా రెవెన్యూ అధికారి, రెవెన్యూ డివిజనల్ అధికారులు, డీఐపీఆర్వో, ముగ్గురు జర్నలిస్టులు సభ్యులుగా ఈ కమిటీ లో ఉంటారని తెలిపారు. జర్నలిస్టుల విభాగం నుండి (1) అల్లు సూరిబాబు , బ్యూరో చీఫ్, సాక్షి (2) వర్రీ వెంకట జగన్నాధ రావు , స్టాఫ్ రిపోర్టర్, ఎన్ టి వి (3) మత్స మహాలక్ష్మి నాయుడు, స్టాఫ్ రిపోర్టర్ 10 టి వి సభ్యులుగా జిల్లా స్థాయి కమిటి ఏర్పాటు జరిగిందని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ కమిటీ జిల్లాలో జర్నలిస్టుల ఇళ్ల స్థలాలు గుర్తించే ప్రక్రియ ఇప్పటికే ప్రారంభించిందని తెలిపారు. కమిటి వెరిఫికేషన్ చేసిన అనంతరం పూర్తిస్థాయిలో ఇళ్ల స్థలాలకు అర్హులైన జర్నలిస్టుల తుది జాబితా రూపొందించడం జరుగుతుందన్నారు. అక్రిడేటెడ్ జర్నలిస్టులకు కేటాయించే ఇళ్ల స్థలాల విషయంలో ప్రభుత్వ విలువ ప్రకారం 60 శాతం ప్రభుత్వం, 40 శాతం జర్నలిస్టులు చెల్లించాల్సి ఉంటుందని కలెక్టర్ స్పష్టం చేశారు. వివిధ మీడియా సంస్థల్లో పనిచేస్తూ అక్రిడిటేషన్ కార్డు కలిగిన అర్హులైన జర్నలిస్టులకు ఇంటి స్థలాలను అందించేందుకు ప్రభుత్వం జీవో నంబర్ 535ను జారీ చేసిందని కలెక్టర్ తెలిపారు. వచ్చిన ధరఖాస్తులన్నింటిని జీవోలో పేర్కొన్న నిబంధనల మేరకు జర్నలిస్టుల వివరాలను, జర్నలిస్ట్ గా వారి వృత్తి అనుభవాన్ని సమాచార పౌర సంబంధాల శాఖ అధికారులు పరిశీలించిన అనంతరం ప్రాథమికంగా ధృవీకరించి అర్హులైన జర్నలిస్టుల జాబితాను తదుపరి వెరిఫికేషన్ కోసం జిల్లా స్థాయి కమిటికి సమర్పించడం జరుగుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం జర్నలిస్టులకు మిగతా 2లో



## మున్సిపల్ కార్మికులకిచ్చిన హామీలు అమలు చేయమంటే చర్చలతో

# కాలయాపన ఎందుకయ్యా ముఖ్యమంత్రి




విజయనగరం టౌన్ జనవరి 2(మేజర్ న్యూస్):మున్సిపల్ కార్మికుల ర్యాలీ, ధర్నా లో ప్రశ్నించిన ఎఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి బుగత అశోక్‌లి రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి మున్సిపల్ కార్మికులకి ఇచ్చిన హామీలు చేయమని అడిగితే చర్చల పేరుతో కాలయాపన చేస్తూ నిర్లక్ష్య వైఖరి వహిస్తున్నారని ఎఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి బుగత అశోక్ తీవ్రంగా ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని ఆంధ్రప్రదేశ్ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ( ఎఐటియుసి అనుబంధం) ఆధ్వర్యంలో యూనియన్ జిల్లా అధ్యక్షులు ఎస్.రంగరాజు నేతృత్‌లో మంగళవారం ఉదయం విజయనగరంలో స్థానిక మూడు లాంతర్లు దగ్గర నుంచి ర్యాలీగా వచ్చి గంటస్తంభం కూడలిలో మానవహారం చేపట్టి మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం పోర్టికో దగ్గర కూర్చుని నిరసన ధర్నా నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా బుగత అశోక్ మీడియాలో మాట్లాడుతూ ఎన్నికల ముందు చేసిన పాదయాత్రలో మున్సిపల్ కార్మికుల పెండింగ్ సమస్యలు మొత్తం పరిష్కారం చేస్తానని, సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం ఇస్తానని, కాంట్రాక్టు, ఔట్సోర్సింగ్ ఉద్యోగస్తులను పర్మినెంట్ చేస్తానని చెప్పిన జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అయ్యాక ఒడ్డు చేరాక తెప్ప తగలేసారని ఆగ్రహం వ్యక్తం చేశారు. వైసిపి ప్రభుత్వ ప్రజాప్రతినిధులకి, పనికిమాలిన సలహాలు ఇస్తున్న సలహాదారులకి లక్షల్లో జీతాలు ఇస్తున్న ముఖ్యమంత్రికి పారిశుధ్య కార్మికులకి 26 వేలు ఇవ్వడానికి ఎందుకు చేతులు రావడం లేదని ప్రశ్నించారు. అందుకే హామీలు అమలు చేసేవరకు జనవరి 3వ తేదీ నుండి ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఏ.ఐ.టి.యు.సి ఆధ్వర్యంలో దశల వారి ఆందోళన కార్యక్రమాలు చేస్తూనే ఉంటామని అప్పటికి జగన్ మొండి పట్టు విడకపోతే సమ్మె లోకి వెళ్ళక తప్పదు అని హెచ్చరించారు. మున్సిపల్ కార్మిక సంఘం ఎఐటియుసితో కలిసి ఇతర కార్మిక సంఘాల నాయకులతో ప్రభుత్వ పెద్దలు రెండు దఫాలుగా చర్చలు జరిపి సమస్యలు పరిష్కరించడంలో ముందుకు పోనందున జనవరి 6 నుండి చేయాల్సిన సమ్మె జనవరి 3 నుండే సమ్మెలోకి పోతున్నామన్నారు. కరోనాను లెక్కచేయకుండా పనిచేసి మరణించిన కార్మికులకు 50 లక్షల ఎక్స్‌గ్రేషియా ఇస్తామని ఇవ్వకుండా మోసం చేశారన్నారు. 2014 సం, కంటే ముందు ఉద్యోగాల్లో చేరిన కాంట్రాక్ట్ కార్మికులను పర్మినెంట్ చేస్తామని క్యాబినెట్ నిర్ణయం తీసుకున్నా 10,400 మంది మాత్రమే పర్మినెంట్ అవుతారన్నారు,35 వేల మంది ఉన్న మున్సిపల్ కార్మికులకు మాత్రం ద్రోహం చేశారన్నారు, రాష్ట్ర ముఖ్యమంత్రి ఇచ్చిన హామీని ఇప్పటికైనా నిలబెట్టుకొని మున్సిపల్ కాంట్రాక్టు, అవుట్సోర్సింగ్ కార్మికులను పర్మినెంట్ చేయాలన్నారు, భారత దేశంలో ఒక్క కుటుంబం జీవించాలంటే 26 వేలు అవసరం అని ప్రభుత్వ లెక్కలు చెబుతుంటే రాష్ట్రంలో మాత్రం చాలీచాలని వేతనాలు ఇస్తున్నారన్నారు,మున్సిపల్ ఇంజనీరింగ్,పారిశుద్ధ్య కార్మికులు అని తేడాలేకుండా 26 వేలు కనీస వేతనాలు ఇవ్వాలన్నారు, హాస్పిటల్స్, స్కూలల్లో పనిచేస్తున్న స్వీపర్స్, సెక్యూరిటీ గార్డులకి కేవలం 6 వేలు నుంచి 10 వేలు మాత్రమే వేతనం ఇస్తూ గొడ్డుచాకిరి చేపిస్తున్నారన్నరనీ మండిపడ్డారు. ఫుల్ టైమ్ వర్కర్లుగా గుర్తించి కనీస వేతనాలు ఇవ్వాలన్నారు, ఆప్కాస్ లో నెలకొన్న సమస్యలు పరిష్కరించడంలో విఫలమయ్యారన్నారు, 62 సం,లు పూర్తి అయిన, అనారోగ్యం పాలైన కార్మికుల స్థానంలో వారి కుటుంబ సభ్యులను తీసుకోవాలన్నారు, మున్సిపల్ కార్మిక సంఘం నాయకులతో చర్చించి సమస్యలు పరిష్కరించాలన్నారు, లేదంటే జనవరి 3 నుండి నిరవధిక సమ్మె నిర్వహిస్తామన్నారు%శా ఈ కార్యక్రమంలో యూనియన్ ప్రధాన కార్యదర్శి జలగడుగుల కామేష్, తుపాకుల శ్రీను, కళ్యాణం శ్రీను, దలాయ శ్రీను, మున్సిపల్ కాంట్రాక్ట్, పర్మినెంట్ కార్మికులు తదితరులు పాల్గొన్నారు

# అనకాపల్లిలో ఘనంగా గ్రీన్ క్లబ్ వార్షికోత్సవ వేడుకలు




అనకాపల్లి, మేజర్ న్యూస్:అనకాపల్లి వ్యవసాయ మార్కెట్ యార్డు లోని లక్ష్మీ గణపతి ఆలయ ప్రాంగణంలో గ్రీన్ క్లబ్ తొమ్మిదివ వార్షికోత్సవ వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన ప్రముఖ సంఘ సేవకులు కర్రి సన్యాసినాయుడు చేతుల మీదుగా గ్రీన్ క్లబ్ డైరీ ని అవిష్కరించారు. అనంతరం 150 గ్రీన్ క్లబ్ జ్యూట్ బ్యాగ్ లను పంపిణీ చేశారు. ఈసందర్భంగా సన్యాసినాయుడు మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ కార్యక్రమం తో పాటు ఎన్నో సేవా కార్యక్రమాలు చేపడుతున్న గ్రీన్ క్లబ్ తొమ్మిదవ వార్షికోత్సవం జరుపుకుంటున్నందుకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. అంతేకాకుండా గ్రీన్ క్లబ్ వారు ప్రజలను జాగృతం చేసి కార్యక్రమాలు చేపట్టడం స్ఫూర్తిదాయకం అన్నారు. గ్రీన్ క్లబ్ వ్యవస్థాపకులు, జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత కొణతాల ఫణి భూషణ్ శ్రీధర్ మాట్లాడుతూ ప్లాస్టిక్ రహిత సమాజం గురించి వివరించారు. అలాగే ఈ ఏడాది గ్రీన్ క్లబ్ ఆధ్వర్యంలో చేపట్టబోయే కార్యక్రమాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రీన్ క్లబ్ గౌరవాధ్యక్షులు పెంటకోట ఉమామహేశ్వరరావు, యల్లపు సూరి అప్పారావు, కాండ్రేగుల సత్యనారాయణ (ఎస్ఎఫ్ఐ), కర్రి హనుమంతరావు, నయిశెట్టి సత్తిబాబు, బేతాళం శేషసాయి, వివిఎస్ఎస్ రామకృష్ణ ,గంట్ల కృష్ణ , కె.నూకయ్యశెట్టి, బి. వినోద కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# దలాయివలసలోఅయోధ్య రామునిఅక్షింతలుపంపిణీ

### శ్రీసీతారామభజనమండలి ఆధ్వర్యంలోఅక్షింతలుపంపిణీ

### గులిపల్లిచినతిరుపతిరావు వెల్లడి

గరుగుబిల్లి,జనవరి2,మేజ ర్ న్యూస్: అయోధ్య నుంచి వచ్చిన రామస్పర్శిత అక్షి%శీ%త లు మండల పరిధిలోని దలా యివలస గ్రామ%శీ%లో మంగళ వారం పంపిణీ చేశారు.ఈమేర కు శ్రీసీతారామభజనమండలి సభ్యులు గులిపల్లి చినతిరు పతిరావు,సూర్యకుమారిదంపతులు ఆధ్వర్యంలో భజన చేసుకుంటూ అయోధ్య నుంచి వచ్చిన శ్రీరామస్పర్శిత అక్షింత లను గ్రామములోని ఆయా వీధులలో ఇంటింటికి పంపిణీ చేశారు.అదేవిధముగా జైశ్రీరా మ్, జైశ్రీరామ్,జైజై శ్రీరామ్ అనే మంత్రాన్ని 108 సార్లు జపిస్తూ ఈఅక్షింతలను పంపిణీ చేయ డం జరిగిందన్నారు.ఈకార్యక్ర మంలో శ్రీసీతారామ భజన మండలి సభ్యులు గులిపల్లి భాస్కరరావు,శ్రీరాములునా యుడు,ఎస్ నరిసింహులు, సీర నారాయణరావు,హిమాల య,రేగయ్య,బుచ్చయ్య, భరత్ నాయుడు,తదితరులు పాల్గొ న్నారు.



# అనకాపల్లి జిల్లాలో వైసీపీ కి గట్టి షాక్



అనకాపల్లి, మేజర్ న్యూస్ : అనకాపల్లి జిల్లా వైఎస్సార్సీపీ లో ఎంతో కీలకం గా ఉన్న ఆపార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి , మాజీ మంత్రి దాడి వీరభద్రరావు, పార్లమెంటరీ పరిశీలకులు దాడి రత్నాకర్, యువ నాయకులు దాడి జయవీర్ మంగళవారం వైఎస్సార్సీపీ కి రాజీనామా చేసినట్లు వెల్లడించారు. దీంతో అనకాపల్లి జిల్లాలో గట్టి పట్టున్న దాడి వీరభద్రరావు కుటుంబీకుల నిర్ణయంతో ఆపార్టీ కి గట్టి షాక్ తగిలినట్టైంది. స్థానిక లక్ష్మీనారాయణ నగర్ లోని డివిఆర్ క్యాంపు కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రత్నాకర్, జయవీర్ మాట్లాడుతూ తమ కుటుంబ సభ్యులతో పాటు అనుచరవర్గంతో వైసీపీ కి రాజీమానా చేయడం జరిగిందన్నారు. ఈ మేరకు రాజీనామా లేఖను మంగళవారం మధ్యాహ్నం ముఖ్యమంత్రి వైస్ జగన్మోహనరెడ్డి కి పంపించమన్నారు. అలాగే ఈ సమాచారాన్ని విజయసాయిరెడ్డి, సజ్జల రామకృష్ణా రెడ్డి లకు తెలియపర్చడం జరిగిందని దాడి రత్నాకర్ వెల్లడించారు. వైసీపీ ని వీడి మా మాతృ సంస్థ అయినటువంటి తెలుగుదేశం పార్టీలో చేరడానికి నిర్ణయం తీసుకోవడం జరిగిందన్నారు. దీనిలో భాగంగా తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు, టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ లను బుధవారం కలవబోతున్నామన్నారు. వారిని కలిసి చర్చించడానికి మాజీ మంత్రి దాడి వీరభద్రరావు తోపాటు తాము అపాయింట్‌మెంట్ తీసుకోవడం జరిగిందని రత్నాకర్ తెలిపారు. వారితో బుధవారం చర్చించిన తరువాత పూర్తి వివరాలు తెలియజేస్తామని రత్నాకర్ పేర్కొన్నారు.

## ఎంపీపీరామారావుకుఆశీర్వచ నాలుఅందించినఆధ్యాత్మికవేత్త

గరుగుబిల్లి,జనవరి2,మేజర్ న్యూస్:మండల పరిషత్ అధ్య క్షులు ఉరిటి రామారావుకు ప్రముఖ ఆధ్యాత్మికవేత్త,భగవ ద్గీతఉపాసకులు,మరియు భాగవ తోత్తములు కంచుమో జు రామ్మోహనరావు మాస్టారు నూతనసంవత్సరంను పురస్కరించుకునిస్వగృహంలో ఎంపీపీ రామ్మోహనరావు మాస్టారు అందజేశారు. ఈసందర్భంగా రామ్మోహనరావు మాస్టారు మాట్లాడుతూ ఈనూతన సంవత్సరంలో నిర్దేశించుకున్న లక్ష్యాలను చేరుకుని ప్రజలం దరికి మంచిసేవలందించాలని ఆకాంక్షించారు

## జిల్లా స్థాయి ఇళ్ల స్థలాల మంజూరు కమిటీ ఏర్పాటు

(మొదటి పేజీ తరువాయి)

కేటాయించే ఇళ్లస్థలాల కోసం జిల్లాకు సంబంధించి ఇప్పటి వరకు 220 దరఖాస్తులు అందాయని జిల్లా కలెక్టర్ తెలిపారు. 2024 జనవరి 6 తో గడువు ముగుస్తున్నందున, అర్హులైన జర్నలిస్టులందరూ అన్ లైన్ ద్వారా ఇళ్ల స్థలాల కోసం దరఖాస్తులు చేసుకోవాలని కలెక్టర్ తెలిపారు. %షవఎంత్వ: ఞఞ.అజూతీ.ఖజూ.స్త్రశీజ.అఅ% లో దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు

# వైసీపీపై 'దాడి'

(మొదటి పేజీ తరువాయి)

వైసీపీకి రాజీనామా చేశారు. తన రాజీనామా కాపీని సజ్జల రామకృష్ణా రెడ్డి, విజయసాయి రెడ్డికి కూడా పంపారు. తాను, తన అనుచరులతో కలిసి పార్టీ వీడుతున్నట్టు మాజీమంత్రి దాడి ఏకవాక్యంతో రాజీనామా లేఖను ముగించారు. అయితే దాడివీరభద్రరావు రాజీనామాపై వైసీపీ ఉమ్మడి విశాఖ జిల్లాల ప్రాంతీయ సమన్వయకర్త వైవీ సుబ్బారెడ్డి స్పందించారు. ఎన్నికల వేళ అందరూ సీట్లు, టికెట్లు ఆశించడం సహజమన్నారు. అందరినీ సంతృప్తిపరచడం ఏ పార్టీకి కూడా సాధ్యం కాదని వైవీ సుబ్బారెడ్డి అభిప్రాయపడ్డారు. సర్దుబాట్లు అనంతరం ప్రాధాన్యత ఉంటుందని చెప్పామన్నారు. మరో విధంగా ప్రాధాన్యత కల్పిస్తామని వీరభద్రరావుకు చెప్పామని.. అయినా వినలేదంటూ పేర్కొన్నారు. దాడి రాజీనామాతో పార్టీకి నష్టం లేదంటూ వైవీ సుబ్బారెడ్డి పేర్కొన్నారు.

**4సార్లు ఎమ్మెల్యేగా గెలిచి..**

దాడి వీరభద్రరావు.. ఎన్టీఆర్ పిలుపుతో 1985లో మొదటిసారి రాజకీయ అరంగేట్రం చేసి అనకాపల్లి నుంచి ఎమ్మెల్యేగా గెలిచారు. ఆ తర్వాత 1989, 1994, 1999లలో వరుసగా ఎమ్మెల్యేగా గెలిచారు. నాలుగు సార్లు గెలిచి పలు కీలక శాఖలకు మంత్రిగా పనిచేశారు. 2007 నుంచి 2012 దాకా ఎమ్మెల్సీగా కూడా పనిచేశారు. 2014 ఎన్నికల ముందు తెలుగుదేశం పార్టీని వీడి వైసీపీలో చేరారు. 2014 ఎన్నికల్లో తన కుమారుడు దాడి రత్నాకర్‌కు విశాఖ పశ్చిమ నియోజక వర్గంలో పోటీ చేశారు. కానీ ఆ ఎన్నికలలో వైసీపీతో పాటు తన కుమారుడు కూడా ఓటమి చెందడంతో దాడి కుటుంబం రాజీనామా చేసి బయటకు వచ్చింది.. మళ్లీ 2019 ఎన్నికల ముందు తిరిగి వైసీపీలో చేరిన దాడి వీరభద్రరావు.. మంత్రి గుడివాడ అమర్నాథ్ అనకాపల్లి ఎమ్మెల్యేగా గెలిపించేందుకు కృషి చేశారు.

**సొంత గూటికి ...!**

వైసీపీకి రాజీనామా చేసిన దాడి వీరభద్రరావు కుటుంబం తిరిగి సొంత గూటికి చేరనున్నారు. ఈ మేరకు టీడీపీ ముఖ్య నేతలతో చర్చలు జరిగినట్టు ఆయన వర్గీయులు చెప్పుకుంటున్నారు. బుధవారం అమరావతిలోని టీడీపీ కార్యాలయానికి చేరుకుని పార్టీ అధినేత చంద్రబాబు సమక్షంలో పార్టీలో దాడి కుటుంబంతో పాటు అనుచర గణమంతా చేరనున్నారు.

## గొల్ల బాబూరావు, శెట్టి ఫాల్గుణ ఔట్

(మొదటి పేజీ తరువాయి)

శెట్టి ఫాల్గుణను ఆ బాధ్యతల నుంచి తప్పించారు. పాడేరు అసెంబ్లీ నియోజక వర్గ సమన్వయకర్తగా మత్స్యరాస విశ్వేశ్వరరాజు అనే కొత్త ముఖానికి చోటు కల్పించారు. అనకాపల్లి అసెంబ్లీ సమన్వయకర్తగా కొత్త ముఖమైన మలసాల భరత్ కుమార్ ను నియమించారు. భరత్‌కుమార్ కుటుంబం రాజకీయ నేపథ్యం ఉన్న ఉత్తమ కుటుంబంగా ఆ ప్రాంతంలో మంచి పేరుంది. సమన్వయకర్తగా ప్రకటన వచ్చిన వెంటనే ఆయన కుటుంబం మిందిలోని మంత్రి గుడివాడ అమర్‌నాధ్‌ను కలసి కృతజ్ఞతలు తెలిపారు. భరత్ తల్లిదండ్రులు స్తానిక సంస్థల ఎన్నికల్లో విజయం సాధించారు. అలాగే పాయకరావుపేట (ఎస్సీ) నియోజక వర్గ సమన్వయకర్తగా కంబాల జోగులు నియమితులయ్యారు. ఈయన రాజాం ఎమ్మెల్యేగా ఉన్నారు. పాయకరావు పేట ఎమ్మెల్యే గొల్ల బాబూరావుపై స్థానికంగా తీవ్ర వ్యతిరేకత ఉన్న నేపథ్యంలో ఆయన్ని ఆ స్థానం తప్పించారు. ఆయన స్థానంలో కంబాల జోగులు సమన్వయకర్తగా వ్యవహరిస్తారు. గొల్ల బాబూరావుకు రాజ్యసభకు పంపిస్తామని పార్టీ అధిష్టానం నచ్చజెప్పింది. దీంతో ఆయన స్థానంలో కంబాల జోగులు బెర్త్ ఖాయం చేసుకున్నారు. అయితే స్థానిక నేత కాకపోవడం మైనస్‌గానే పరిణమించే ఛాన్స్ ఉంది.

## రూ. 5.62 కోట్లతో అడ్వాన్స్డ్ సైన్స్ అండ్ టెక్నాలజీ మ్యూజియం

(మొదటి పేజీ తరువాయి)

అమర్నాథ్ తెలియజేశారు. ఈ మ్యూజియంలో త్రీడీ ఆర్ట్ గ్యాలరీ, సిలికాన్ మ్యూజియం, సోలార్ స్పేస్ టెక్నాలజీకి సంబంధించిన అనేక అంశాలను ఈ మ్యూజియంలో పొందుపరచనున్నామని చెప్పారు. భవిష్యత్తులో అందుబాటులోకి రానున్న సాంకేతిక పరిజ్ఞానం గురించి విద్యార్థులకు,యువకులకు తెలియజేయాలన్న సంకల్పంతో ఈ మ్యూజియం నిర్మాణం చేపడుతున్నామని మంత్రి అమర్నాథ్ వెల్లడించారు. భవిష్యత్తులో సాంకేతిక పరిజ్ఞానంలో రానున్న మార్పులకు అనుగుణంగా ఈ మ్యూజియంను సిద్ధం చేస్తున్నారని ఆయన చెప్పారు. విశాఖకు వచ్చే పర్యాటకులను మరింత ఆకర్షించేందుకు ఎంజీఎం పార్క్ దగ్గర సీ డెక్ ఏర్పాటు చేస్తున్నామని, ఇప్పటికే విశాఖ తీరంలోని ఐదు, ఆరు బీచ్లను సుందరీకరించామని మంత్రి అమర్నాథ్ వివరించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ వరుదు కళ్యాణి, సైన్సు సిటీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ సీఈవో డా. కె. జయరామిరెడ్డి, జిల్లా కలెక్టర్ డా.ఎ. మల్లిఖార్జున, వీఎంఆర్డీఏ జాయింట్ కమిషనర్ రవీంద్ర, సెక్రటరీ డి. కీర్తి, స్థానిక కార్పొరేటర్ కోరుకొండ వెంకట రత్న స్వాతి తదితరులు పాల్గొన్నారు.

# సైకో సీఎం కారణంగానే మహిళలపై అఘాయిత్యాలు

(మొదటి పేజీ తరువాయి)

జరిగి ఉండేదా అని అన్నారు . ఆడబిడ్డ కనిపించడం లేదని పోలీసు స్టేషన్ కి వెళితే పోలీసులు వెటకారంగా మాట్లాడతారని, ఈ కేసు విషయంలో పోలీసు ఫెయిల్యూర్ స్పష్టంగా కనిపిస్తోందన్నారు. గ్యాంగ్ రేప్ గురయిన బిడ్డను తల్లిదండ్రులు పోలీసులు తీసుకొస్తే వెలుగులోకి వచ్చిందని, ఆడ బిడ్డల మాన ప్రాణాల గురుంచి ఈ ప్రభుత్వానికి పట్టదన్నారు. మహిళలతో అసభ్యకరంగా ప్రవర్తించే అర్ జి వి కి జగన్ సపోర్ట్ ఉందని, అందుకే మహిళలపై అఘాయిత్యాలు పెరుగుతున్నాయని చెప్పారు.‶ఇలాగే జగన్ ఉంటే మహిళలు కుర్చీ నుంచి దించి కొట్టే రోజులు వస్తాయన్నారు. ఈ సమావేశంలో జిల్లా తెలుగు మహిళా అధ్యక్షురాలు సర్వసిద్ధి అనంతలక్ష్మి, దక్షిణ నియోజకవర్గ తెలుగు మహిళా అధ్యక్షురాలు కేదారి లక్ష్మి, తెలుగు మహిళా అధికార ప్రతినిధి ఈతలపాక సుజాత, లక్ష్మీ లావణ్య యాదవ్, భీమిలి నియోజకవర్గం తెలుగు మహిళ అధ్యక్షురాలు బోయి రమాదేవి తదితరులు పాల్గొన్నారు

# నగర అభివృద్ధికి ప్రాధాన్యం

(మొదటి పేజీ తరువాయి)

భేదాలు లేకుండా చేస్తుంది అని నమ్మి విద్యా రంగ అభివృద్ధి ఎన్నడూ లేని విధంగా పెద్ద ఎత్తున నిధులు కేటాయించి వెచ్చిస్తున్నాం. అని మంత్రి ప్రసాదరావు పేర్కొన్నారు.మున్సిపల్ కమిషనర్ చల్లా ఓబులేసు, మాజీ మున్సిపల్ చైర్మన్ మెంటాడ పద్మావతీ, పట్టణ వైఎస్సార్సీపీ నాయకులు సాదు వైకుంఠ రావు, చల్లా శ్రీనివాస్ రావు, అంధవరపు ప్రసాద్, సంతోష్, పైడి రాజారావు, పొన్నాడ రిషి, గన్ని రాజు, కట్టబాబు, బిగ్, శోభన్, కన్న బాబు, మెరక సూర్య నారాయణ,బలగ గణపతి పట్నాయక్, టంకాల బలకృష్ణ, ఎండ రమేష్, కామేశ్వరి, జ్యోతి, విజయ తదితరులు పాల్గొన్నారు.

## దాడి'కి సీఎం అనేక

# అవకాశాలు ఇచ్చారు

విశాఖపట్నం, జనవరి 2: దాడి వీరభద్రరావుకు ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి అనేక అవకాశాలు ఇచ్చారని, ఆయనే వాటిని తిరస్కరించారని రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ చెప్పారు. మాజీ మంత్రి దాడి వీరభద్రరావు రాజీనామాకు సంబంధించి మీడియా ప్రతినిధులు అడిగిన ప్రశ్నలకు మంత్రి అమర్నాథ్ సమాధానం చెబుతూ 2024 ఎన్నికలలో విజయం కోసం పనిచేసే వారు మాత్రమే పార్టీలో ఉండాలని, పార్టీలో ఉంటూ ఎవరు వెన్నుపోటు పొడవద్దని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పదేపదే చెపుతూ వస్తున్నారని అన్నారు. స్వార్థం కోసం పనిచేసేవారు పార్టీలో ఉండనవసరం లేదని చెప్పారు. దాడి వీరభద్రరావు పోటీ చేయాలన్న తపనతో ఉన్నారని, ఈ విషయాన్ని తెలుసుకున్న ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి, ఆయనకు ఎమ్మెల్యే పదవి ఇవ్వకలేకపోయినా, భవిష్యత్తులో మంచి పదవులు ఇస్తామని చెప్పారని, అయినా ఆయన వాటిని పరిగణలోకి తీసుకోలేదని మంత్రి అమర్నాథ్ అన్నారు.

## విశ్రాంతి ఆర్మీ ఉద్యోగికి ఘన సత్కారం



తగరపువలస, జనవరి 2, మేజర్‌న్యూస్: తగరపువలస గర్వించదగ్గ రోజు అని, దేశం కోసం, దేశ ప్రజలు కోసం 32 సంవత్సరాలు దేశ సరిహద్దుల్లో విధులు నిర్వహించి శివ శంకర్ పదవీ విరమణ చేసిన సందర్భంగా తగరపువలస గాంధీ బొమ్మ నగరపు వీధిలో ఆయనకు ఘన స్వాగతం పలకారు. మన నగరాల కమ్యూనిటీకి చెందిన వ్యక్తి తమ్మిన శివశంకర్ ఆర్మీలో జాయిన్ అయ్యి 32 సంవత్సరాలుగా దేశ రక్షణ కొరకై సేవ చేసి నేడు పదవి విరమణ పొందిన సందర్భంగా నగరపు వీధి గ్రామ పెద్దలు మరియు ప్రజల సమక్షంలో అతనికి సన్మాన కార్యక్రమం చేయడం జరిగింది. తరువాత అతను మాట్లాడుతూ ఇప్పుడు ఉన్న యువత అందరూ చెడు వ్యసనాలకు బానిసలు కాకుండా ప్రతి ఒక్కరు కూడా బాగా చదువుకొని ఆర్మీ బిఎస్ఎఫ్ వంటి జాబులు కోసం ట్రై చేసి దేశా రక్షణ కొరకు నాలా సేవ చేయవలసిందిగా కోరడం జరిగింది.

## నూతన సంవత్సర బీజేపి క్యాలెండర్ ఆవిష్కరించిన ఎంపీ జీవీఎల్



**గాజువాక, జనవరి 2, మేజర్‌న్యూస్:** గాజువాక బిజెపి కార్యాలయంలో నియోజకవర్గ కన్వీనర్ కన్వీనర్ కరణంరెడ్డి నర్సింగరావు ఆధ్వర్యంలో రూపొందించిన నూతన సంవత్సరం 2024 బీజేపి క్యాలెండరుని ఎంపి జీవీఎల్ నరసింహారావు చేతులమీదుగా ఆవిష్కరించారు . ఈ సందర్భంగా ఎంపీ జీవీఎల్ మాట్లాడుతూ బిజెపి కేంద్ర ప్రభుత్వం దేశ ప్రధాని నరేంద్ర మోడీ పేదలకు అందిస్తున్న పలు సంక్షేమ పథకాలు తెలియజేస్తూ క్యాలెండర్ రూపొందించడం శుభపరిణామని అన్నారు . అర్హులైన ప్రతి ఒక్కరికి కేంద్ర పథకాలు అందే విధంగా కృషి చేస్తామని చెప్పారు . కార్యక్రమంలో నాయకులు గూటూరు శంకరరావు వంశీయాదవ్ సుబ్రమణ్యం తదితరులు పాల్గొన్నారు.

## టీడీపీ, జనసేనలను ప్రజలు ఆశీర్వదించాలి



విజయనగరం టౌన్, జనవరి 2, మేజర్‌న్యూస్: బాబు ష్యూరిటీ - భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమంలో భాగంగా మంగళవారం విజయనగరం పట్టణం 40వ డివిజన్ పోలయ్యపేట లో నియోజకవర్గ ఇంచార్జ్ పూసపాటి అదితి గజపతి రాజు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. నారా చంద్రబాబు నాయుడు ప్రకటించిన సూపర్ సిక్స్ హామీలను ప్రజలకు వివరించారు.రాష్ట్రాన్ని కాపాడాలంటే తెలుగుదేశం - జనసేన ప్రభుత్వం ఏర్పడాలని అందుకు ప్రజలందరూ ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ జిల్లా ప్రధా న కార్యదర్శి ఐ.వి.పి.రాజు, పట్టణ పార్టీ అధ్యక్షులు ప్రసాదుల లక్ష్మి వర ప్రసాద్ ,ప్రధాన కార్యదర్శి ఆల్తి బంగారు బాబు ,జనసేన పార్టీ నాయకులుగురాన అయ్యలు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఈ నెల 9న చెస్ పోటీలు

### కూసుమంచి ఫౌండేషన్ వ్యవస్థాపకులు కూసుమంచి సుబ్బారావు



విజయనగరం టౌన్ జనవరి 2(మేజర్ న్యూస్ ):విజయనగరం అసెంబ్లీ, కూసుమంచి ఫౌండేషన్ ఆధ్వర్యంలోఈ నెల 9న చెస్ కాంపిటేషన్ పోటీలు నిర్వహిస్తున్నామని కు సుమంచి ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు కూసుమంచి సుబ్బారావు తెలిపారు. మంగళవారం సంస్థ కార్యాలయం లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశం లో అయన మాట్లాడుతూ స్వామీ వివేకానంద జయంతి న 12న వేడుకలను ఘనంగా నిర్వహిస్తామన్నారు.ఈ పోటీలకు ఎం. పి. జీ. వి. ఎల్ నరసింహ రావు ను ఆహ్వానిస్తున్నామన్నారు.సంక్రాతి పండుగలుగా స్వామీ వివేకానంద జయంతిని నిర్వహిస్తామన్నారు.పోటీలకు ఎటువంటి ఎంట్రీ ఫీజు లేదన్నారు. దరఖాస్తులను ఈ నెల 7వరకు ఆహ్వానిస్తున్నామన్నారు.మొదటి, ద్వితీయ, తృతీయ బహుమతులను ప్రధానం చేస్తామన్నారు.అయోధ్య రామమందిరం ప్రారంభోత్సవం చాలా మంచిదన్నారు.విజయనగరం లో నగర సంకీర్తన, రామ భజన కార్యక్రమం నిర్వహిస్తామన్నారు.ఈ నెల 22న రామజ్యోతిని వెలగించాలని కోరుతున్నామన్నారుఈ కార్యక్రమంలో టోర్నమెంట్ కో ఆర్డినేటర్ ఈపు విజయ్ కుమార్,బీ. జె. పి. మండల కన్వీనర్ కంది సీతారామ్,ఎం.బి. అప్పారావు దొర, కె. ధనలక్ష్మి, పి. పుష్ప, టీ. సన్నీ మాస్టారు,లక్ష్మి తదితరులు పాల్గొన్నారు

## అనకాపల్లి పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులుగా సంతోష్ కుమార్ నియామకం



అనకాపల్లి, జనవరి 2, మేజర్‌న్యూస్: అనకాపల్లి పట్టణ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడిగా గాంధీనగరం చెందిన దాసరి సంతోష్ కుమార్ నియమితులయ్యారు. ఈ మేరకు రాష్ట్ర పిసిసి అధ్యక్షులు రుద్రరాజు మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. కాగా సంతోష్ కుమార్ నియామకం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారు. అనకాపల్లి కాంగ్రెస్ పార్టీ నాయకులు అవినాష్ ఇళ్ళ, ఎగ్గాడ భాస్కర్,జి. గుణ బాబు తదితరులు హర్షం తెలియజేశారు. పట్టణ అధ్యక్షులుగా నియమించటానికి కృషిచేసిన జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు బొడ్డు శ్రీనివాస్ కి, అనకాపల్లి అసెంబ్లీ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కో-ఆర్డినేషన్ కమిటీ సభ్యులు ఐ.ఆర్. గంగాధర్ కి ఈ సందర్భంగా దాసరి సంతోష్ కుమార్ కృతజ్ఞతలు తెలియజేశారు.

# ఇండియన్ ఎయిర్ ఫోర్స్ ఫ్లయింగ్ ఆఫీసర్‌గా బెన్నవోలు యువకుడు

## - కష్టపడి చదివి లక్ష్యం దిశగా పనిచేస్తే అనుకున్నది సాధించవచ్చు- మజ్జి వెంకట సాయి





చోడవరం, జనవరి 2, మేజర్ న్యూస్ : మండలంలోని వెన్నవోలు గ్రామానికి చెందిన యువకుడు మజ్జి వెంకట సాయి దేశ రక్షణ రంగం, ఇండియన్ ఎయిర్ ఫోర్స్ యుద్ధ విమానాలు నడిపే ఫ్లయింగ్ ఆఫీసర్ స్థాయికి ఎదిగి పలువురు మన్ననలు పొందుతూ పరిసర గ్రామాల యువత కు ఆదర్శంగా నిలుస్తున్నాడు. గ్రామంలో వ్యవసాయ నేపథ్యమున్న, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మజ్జి గౌరీ శంకర్ లక్ష్మీ దంపతులకు వెంకట సాయి, దుర్గా ప్రసాద్ ఇద్దరు కుమారులు. పెద్ద కుమారుడు వెంకట సాయి 5 వతరగతి అనంతరం కోరుకొండ సైనిక్ స్కూల్లో ఇంటర్ వరకు చదివి 2019 లో ఎయిర్ ఫోర్స్ కు ఎంపికయ్యాడు. నాలుగేళ్ల శిక్షణ అనంతరం బెంగళూరులో విధులలో చేరనున్నారు. ఉమ్మడి జిల్లాల నుండి వెంకట సాయి ఒక్కడే ఈ పోస్టు ఎంపి కావడం విశేషం. ఫ్లయింగ్ ఆఫీసర్ గా ఎంపికైన వెంకట సాయి ని అనకాపల్లి జిల్లా కలెక్టర్ రవి పటాన్ శెట్టి అభినందించారు. ఈ సందర్భంగా వెంకట సాయి మాట్లాడుతూ దేశానికి సేవ చేసే అవకాశం రావడం సంతోషంగా ఉందని, కష్టపడి చదివి లక్ష్యం దిశగా పనిచేస్తే అనుకున్నది సాధించవచ్చు అని యువతకు పిలుపునిచ్చారు.

# నూతన సంవత్సర ఆలయ క్యాలెండర్ ఆవిష్కరణ



భీమునిపట్నం, జనవరి 2, మెజర్ న్యూస్ : భీమిలి ఐశ్వర్య వెంకటేశ్వర స్వామి వారి దివ్య క్షేత్రంలో నూతన ఆంగ్ల సంవత్సరం సందర్భముగా శ్రీవారు నవనీత సేవ(వెన్న అలంకరణ),ద్వారా భక్తులకు దర్శనమిచ్చారు. ఈ దర్శనం ద్వారా భక్తులు అమితానందం పొందినారు. మరియు నూతన సంవత్సర ఆలయ క్యాలెండర్, ఆలయ ట్రస్టీస్ కలిగొట్ల శ్రీరామచంద్రమూర్తి, కలిగొట్ల సూర్యనారాయణ మూర్తి, కె. వి.భానోజిరావు, కె.శ్రీనివాసరావు, వి.తాతాజీ, ప్రసాదరావుశర్మ, వారి చేతుల మీదుగా ఆవిష్కరణ జరిగింది. ఈ కార్యక్రమాలు ఆలయ అర్చకులు పురాణం శేశాచార్యులు,మనోజ్, విష్ణు వారి పర్య వేక్షణలో జరిగింది.

# భక్తిశ్రద్ధలతో అనకాపల్లిలో శ్రీ దుర్గమ్మ నవపీఠాల హారతి పూజా కార్యక్రమాలు



అనకాపల్లి, జనవరి 2, మేజర్ న్యూస్: పట్టణంలో గవరపాలెం జగన్నాథ్ థియేటర్ ఇండోర్ స్టేడియం వద్ద శ్రీ దుర్గమ్మ నవపీఠాల హారతి పూజ కార్యక్రమం అత్యంత భక్తిశ్రద్ధలతో వైభవంగా నిర్వహించారు. ఈ మేరకు డైట్ కళాశాల చైర్మన్ దాడి రత్నాకర్, అచ్యుత దంపతులు దుర్గమ్మ నవపీఠాల హారతి పూజా కార్యక్రమంలో పాల్గొని అమ్మవారిని దర్శించుకొని పూజలు నిర్వహించారు. పూజా కార్యక్రమానికి హాజరైన రత్నాకర్, అచ్యుత దంపతులకు ఎస్.డీ గ్రూప్స్ అధినేత గురు భవాని కాండ్రేగుల శ్రీరామ్, సంతోషికుమారి దంపతులు సాదరంగా ఆహ్వానించి,సత్కరించి అమ్మవారి చిత్రపటం, తీర్థప్రసాదాలు అందజేశారు. అనంతరం ఆధ్యాత్మిక వసుదైవకమ్ అనే ఆధ్యాత్మిక పుస్తకాన్ని దాడి రత్నాకర్ చేతులమీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రత్నాకర్ మాట్లాడుతూ అనకాపల్లి పట్టణంలో కనీవిని ఎరుగని రీతిలో ఇటువంటి పూజా కార్యక్రమం కాండ్రేగుల శ్రీరామ్ నిర్వహించడం అభినందనీయమన్నారు. అలాగే నేటి తరం వారికి ఆధ్మాత్మిక అంటే ఏమిటో పూర్తిగా తెలియని పరిస్థిలున్నాయని, ఈ తరుణంలో ఇటువంటి ఆధ్మాత్మిక కార్యక్రమాలను ప్రతీఒక్కరూ ప్రోత్సహిస్తూ తోడ్పాటునందించాల్సిన అవసరం ఉందన్నారు. పద్దెనిమిది ఏళ్లపాటు నిరంతరాయంగా దుర్గమ్మ మాలధారణ చేసి ఎన్నో దైవ కార్యక్రమాలను ప్రోత్సహిస్తున్న కాండ్రేగుల శ్రీరామ్ కు అమ్మవారి ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని ఆకాంక్షించారు. గురు భవాని మద్దాల శ్రీను ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ పూజా కార్యక్రమంలో జీవీఎంసీ కార్పొరేటర్లు కొణతాల నీలిమా భాస్కర్, పీలా లక్ష్మిసౌజన్యరాంబాబు, నూకాంబిక దేవస్థానం చైర్మన్ కొణతాల మురళీకృష్ణ, అనకాపల్లి హరేకృష్ణ సత్సంగా మందిర నిర్వాకుల దుర్లభ కృష్ణ ప్రేమదాస్, కె.సుబ్బు, కె. వెంకట, బి.వర, వి.మహేష్, ఎం.గోపి, బి.ఆది, ఎం.సుబ్బు, పి.యుగంధర్, కె.సాంబ, బి.గంగాధర్, డి కుమార్, కె.శంకర్రావు, ఎం.నగేష్, శ్రీ గంగ పరదేశమ్మ ఆశ్రమం భక్తులు, అధికసంఖ్యలో భక్తులు పాల్గొన్నా

# అనకాపల్లి జిల్లాలో అన్ని రహదారులను అభివృద్ధి పరచుకోవాలి

## - బైరా ఫౌండేషన్ వ్యవస్థాపకులు దిలీప్ చక్రవర్తి



అనకాపల్లి రూరల్, జనవరి 2, మేజర్ న్యూస్: విజన్ అనకాపల్లిలో భాగంగా అనకాపల్లి జిల్లాలో అన్ని రహదారులను అభివృద్ధి పరచుకోవాలని బైరా ఫౌండేషన్ వ్యవస్థాపకులు దిలీప్ చక్రవర్తి బైరా అన్నారు.జిల్లాలో రహదారుల పరిస్థితి ఘోరంగా ఉందని, ఆ దుస్థితి వల్ల అనేక రోడ్డు ప్రమాదాలు అవుతున్నాయని, ప్రజల ఆరోగ్యం దెబ్బతింటుందన్నారు. అలాగే ప్రయాణ సమయం పెరుగుతుందని, వాహనాలు కూడా దెబ్బతింటున్నాయన్నారు. జిల్లా వ్యాప్తంగా అన్ని రహదారులను నాణ్యమైన ప్రమాణాలతో ఏర్పరుచుకోవాల్సి ఉందన్నారు. మంచి రహదారులు ఉండటం వలన సమయం, ప్రయాణ వ్యయం తగ్గుతుందని, రోడ్ల నిర్మాణంలో పారదర్శకత, జవాబుదారితనం బలంగా తీసుకురావాలన్నారు. నిర్మాణం జరిగిన ప్రాంతంలో వ్యయం, గుత్తేదారు పేరు వంటి వివరాలు బహిరంగ పరచాలని, రోడ్ల నిర్మాణంలో నాణ్యత లోపిస్తే గుత్తేదారులు కొంతకాలం వరకు బాధ్యత వహింపు తప్పనిసరి చేయాలని అన్నారు. ఈ మేరకు విజ్ఞత కలిగిన నాయకులను ఎన్నుకోవాలని ప్రజలకు ఆయన సూచించారు.

# తిమ్మాపురం వైజాగ్ ఫిల్మ్ నగర్ కల్చరల్ సెంటర్‌లో నూతన సంవత్సర వేడుకలు



భీమునిపట్నం, జనవరి 2, మేజర్ న్యూస్ : భీమిలి బీచ్ రోడ్డు, తిమ్మాపురం వైజాగ్ ఫిల్మ్ నగర్ కల్చరల్ సెంటర్ లో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా కరిష్మా కృష్ణ నిర్వహించారు. వేడుకలను క్లబ్ అధ్యక్షులు కాయల వెంకట రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమం లో జబర్దస్త్ టీం నవ్వులు పూయించారు. ఈ కార్యక్రమానికి దక్షిణ భారత అందాల పోటీ విజేత చరిష్మా కృష్ణ సమయకర్తగా సమన్వయకర్తగా వ్యవహరించారు. సినిమా పాటలతో ఆర్కెస్ట్రా వారు ఉరుతులు ఊగించారు. జబర్దస్త్ టీమ్ అప్పారావు బృందం నవ్వుల సందడి అందరినీ ఆకట్టుకుంది. గాజువాక ఝాన్సీ( కండక్టర్ ఝాన్సీ ) పల్సర్ బైక్ డాన్స్ అందర్నీ ఆకట్టుకుంది. జబర్దస్త్ టీంలో రాకెట్ రాఘవ టీం కోకిల, గెడ్డం నవీన్ (జూనియర్ రాఘవేంద్రరావు) తదితరులు కామెడీ అలరించింది. ఈ కార్యక్రమం లో మేనేజింగ్ డైరెక్టర్ ఎమ్.ఎస్.ఎన్. రాజు, లంక సత్యానంద, వెంకటేశ్వర రావు, జాయింట్ సెక్రటరీ ఎన్. ఆర్. కె. రెడ్డి, కోశాధికారి గోపినాథ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ప్రేమ స్వరూపి మినిస్ట్రీస్ ట్రస్ట్ ఆధ్వర్యంలో టెన్త్ మోడల్ టెస్ట్ పేపర్లు పంపిణీ



పాయకరావుపేట జనవరి 2 మేజర్ న్యూస్.పాయకరావుపేట మండలంలోని శ్రీ రాంపురం గ్రామంలో ఉన్న ప్రేమా స్వరూపి మినిస్ట్రీస్ ట్రస్ట్ తరపున పాస్టర్ ప్రేమదాస్ ఆధ్వర్యంలో మండలంలోని మంగవరం ప్రభుత్వ ఉన్నత పాఠశాల, పాయకరావుపేటలో బాలికల ప్రభుత్వ ఉన్నత పాఠశాల మరియు ఇందిరానగర్ ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలల్లో పదవ తరగతి చదువుతున్న 205 మంది విద్యార్థులకు మోడల్ టెస్ట్ పేపర్స్ ఎస్ ఎస్ సి 2024 పుస్తకాలు పంపిణి చేసారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని దానాలకన్నా విద్యాదానం గొప్పదని చెప్పి పిల్లలు బాగా చదివి మంచి మార్కులు సంపాదించి మండలం పేరు నిలబెట్టాలని కోరారు.తమ ట్రస్ట్ తరపున ఇప్పటికే కులమత బేధాలు లేకుండా పేదలకోసం పలు సేవాకార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యతు కోసం పుస్తకాలు పంపిణి చేసినందుకు ట్రస్ట్ సభ్యులను అభినందించారు.ఇలాంటి సేవకార్యక్రమాలు మరిన్ని చేసి అనేకమంది పేద విద్యార్థులను ఆదుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు పాస్టర్ ప్రేమ్ కుమార్,పాస్టర్ ప్రశాంత్, పాస్టర్ అభిషేక్ ,పాస్టర్ స్టీఫెన్ మరియు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడీలు సమ్మె విరమించాలి

## - కలెక్టర్ రవి పట్టన్ శెట్టి.



**అనకాపల్లి రూరల్, జనవరి 2, మేజర్ న్యూస్:** అంగన్వాడీ కార్యకర్తలు, సహాయకులు సమ్మెను విరమించి వెంటనే విధుల్లో చేరాలని ప్రభుత్వం విజ్ఞప్తి చేస్తోందని కలెక్టర్ రవి పట్టన్ శెట్టి మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. కార్యకర్తలు 11 డిమాండ్లతో సమ్మె చేస్తున్నారని అయితే త్రైమాసిక టీడీ, డీఏలు, పెండింగ్లో ఉన్న అద్దెలు, కూరగాయలు, ఇతర ఖర్చులు చెల్లించేందుకు ప్రభుత్వం జీఓను ఇప్పటికే విడుదల చేసిందని పేర్కొన్నారు. మరిన్ని సమస్యలు దశల వారీగా పరిష్కరించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని ఆయన వివరించారు. గర్భిణులు, బాలింతలకు కావాల్సిన పౌష్టికాహారాన్ని అందజేయాలని, దీనికి అంగన్వాడీ సిబ్బంది సహకరించాలని కోరారు. సిబ్బంది విధులకు హాజరు కాకపోవడం వల్ల గర్భిణులు, చిన్నారులు, బాలింతలకు పౌష్టికాహారం అందడం లేదని తెలిపారు. సమ్మె విరమణకు కేబినెట్ మంత్రులు, అధికారులు దఫదఫాలుగా చర్చలు జరిపారని, అయితే వెంటనే ఈ శాఖలో ఉన్న సిబ్బంది అందరూ సహచరులకు ఎస్ఎంఎస్ ల ద్వారా తెలియజేసి, తక్షణం సమ్మెను విరమించాలని కలెక్టర్ కోరారు. ఈ నెల 5వ తేదీ లోగా విధుల్లోకి చేరి సేవలు అం దించాలని సూచించారు. విధుల్లోకి చేరని వారిపై ప్రభుత్వ నిబంధనల మేర శాఖాపర మైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

# 22వ రోజుకు చేరుకున్న అంగన్వాడీల సమ్మె



గరుగుబిల్లి, జనవరి 2, మేజర్‌న్యూస్: అంగన్వాడీల చేపట్టిన సమ్మె 22వ రోజుకు చేరుకున్న సందర్భముగా మంగళవారం గంగిరెద్దుకు వినతి పత్రం ఇచ్చి నిరసన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగాసీఐటీయూ జిల్లా కార్యదర్శి బివిరమణ మాట్లాడుతూ ప్రభుత్వం రోజురోజుకు అంగన్వాడిల పట్ల నిర్బంధాన్ని ప్రయోగించడం దుర్మార్గమైన చర్య అని విమర్శించారు. పుటికైనా అంగన్వాడిల న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు.ప్రభుత్వం అంగన్వాడిల సమస్యలు పరిష్కరించాలని లేని యెడల ఈ ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడీ యూనియన్ గరుగుబిల్లి మండల నాయకులు ఎం సావిత్రి, కృష్ణవేణి,లక్ష్మి తదిత రులు పాల్గొన్నారు.

# గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలు జగనన్న సురక్షనుసద్వినియోగం చేసుకోవాలి.



అనకాపల్లి రూరల్, జనవరి 2, మేజర్ న్యూస్: జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం అనకాపల్లి మండలం వెంకుపాలెం గ్రామం తగరంపూడి పిహెచ్సి పరిధిలో మంగళవారం నిర్వహించారు. అనంతరం అక్కడున్న వైద్య సిబ్బందితో మాట్లాడి ఈ శిబిరానికి వచ్చే రోగులకు నిర్వహిస్తున్న వైద్య పరీక్షలు, శిబిరంలో అందుబాటులో ఉన్న మందుల గురించి అడిగి తెలుసుకున్నారు. కాగా అనకాపల్లి జిల్లా ఆసుపత్రిలో వైద్యుల కొరత లేకుండా ఎటువంటి చర్యలు తీసుకుంటున్నారన్న విషయాన్ని సంబంధిత అధికారులను ప్రశ్నించారు. రాష్ట్రంలో పేదవారికి పూర్తిస్థాయిలో వైద్యం అందించేందుకు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి 'జగనన్న ఆరోగ్య సురక్ష' కార్యక్రమాన్ని ప్రవేశపెట్టారన్నారు. అవసరమైతే నిపుణులైన డాక్టర్లతో కూడా వైద్య పరీక్షలు చేయించడమే కాకుండా, ఉచితంగా మందులు అందించే సౌకర్యం ఈ శిబిరంలో కల్పిస్తున్నారన్నారు. ఈ వైద్య శిబిరాలను గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా ఆయన ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి గొర్లి సూరిబాబు, వైస్ ఎంపిపి అయిత ఆనంద్ రాము, గ్రామ సర్పంచ్ రాపేటి నాగేశ్వరరావు, ఎంపీటీసీ రాపేటి వెంకటేశ్వరరావు, తగరంపూడి గ్రామ సర్పంచ్ యాదగిరి అప్పారావు, దొడ్డి సూరిబాబు, బాదపు తాతారావు, వైసీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

# కార్యాలయం పై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలి.

## నగర డిప్యూటీ మేయర్ కోలగట్ల శ్రావణి.




విజయనగరం టౌన్, జనవరి 2, మేజర్‌న్యూస్: రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి విడదల రజిని కార్యాలయంపై దాడికి దిగిన దుండగులు ఎంతటి వారైనా తగిన శిక్ష పడాలని వైసీపీ రాష్ట్ర మహిళా విభాగం అధికార ప్రతినిధి, డిప్యూటీ మేయర్ కోలగట్ల శ్రావణి అన్నారు. ఈరోజు స్థానికంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి విడదల రజని కార్యాలయంపై గుర్తు తెలియని దుండగులు దాడి చేయడాన్ని ఖండిస్తున్నామన్నారు. బీసీ మహిళపై దాడి జరిగినా ప్రతిపక్ష తెలుగుదేశం పార్టీ నాయకులు నోరు మెదపకపోవడాన్ని ఆక్షేపించారు. గత ప్రభుత్వ హయాంలో మహిళలపై అనేక అఘాయిత్యాలు, అకృత్యాలు జరిగాయన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి నేతృత్వంలో మహిళలకు పూర్తి రక్షణ ధైర్యాన్ని కల్పిస్తున్నారన్నారు. ఈ విషయాన్ని తట్టుకోలేక తెలుగుదేశం పార్టీ మహిళలపై దాడులను ప్రోత్సహించే విధంగా ప్రవర్తిస్తున్న తీరు గర్హనీయ్యం అని అన్నారు. గత ప్రభుత్వ హయాంలో రిషితేశ్వరి హత్య, చింతమనేని ప్రభాకర్ వేధింపులకు గురిచేసిన మహిళా ఎమ్మార్వో, మహిళా వేధింపులకు పాల్పడిన వినోద్ జైన్, ఇంతియాజ్ వేధింపులకు తాళలేక ఆత్మహత్య చేసుకున్న బాలిక విషయం, బండారు సత్యనారాయణ మూర్తి మంత్రి ఆర్కే రోజాపై చేసిన అనుచిత వ్యాఖ్యలను మహిళలోకం మరిచిపోదని అన్నారు. తెలుగుదేశం పార్టీ నాయకులు సభ్య సమాజానికి ఎటువంటి సందేశాన్ని ఇస్తున్నారో ప్రతి ఒక్కరూ గమనిస్తున్నారన్నారు. తెదేపా నేతలు బూతుల పురాణానికే పరిమితం అవుతున్నారని అన్నారు. మహిళలకు కనీస గౌరవం లేకుండా మాట్లాడుతున్నారన్నారు. కానీ జగన్ పాలనలో ఆడపిల్లలు ఆడపులిలా మారారన్న విషయాన్ని మర్చిపోతున్నారన్నారు. జగన్మోహన్రెడ్డిని దీటుగా ఎదుర్కొనలేక అనేక చౌకబారు చర్యలకు దిగుతున్నారని ధ్వజమెత్తారు. పసుపు కుంకాలు కింద నిధులు మంజూరు చేస్తానని మోసపూరిత వాగ్దానాలు మాట్లాడిన బాబుకు గత ఎన్నికల్లో మహిళలు తగిన బుద్ధి చెప్పారని గుర్తు చేశారు. విడదల రజిని కార్యాలయం పై దాడి ఖండిస్తున్నామని,ఈ దుశ్చర్యకు పాల్పడిన దుండగులకు చట్టపరమైన శిక్ష పడాలని కోరారు. ఈ సమావేశంలో ఏఎంసీ చైర్ పర్సన్ శశి భార్గవి, వివిధ డివిజన్ల మహిళా కార్పొరేటర్లు, మహిళలు పాల్గొన్నారు

# సహృదయంతో స్పందించిన జడ్పీ చైర్మన్



విజయనగరం టౌన్, జనవరి 2, మేజర్‌న్యూస్: గుర్ల మండలం ఆనందపురం గ్రామం సచివాలయ పరిధిలో జరుగుతున్న ఆరోగ్య సురక్ష రెండో విడత కార్యక్రమం సందర్శన పూర్తి చేసుకొని విజయనగరం వస్తున్న జిల్లా పరిషత్ చైర్మన్ శ్రీ మాజీ శ్రీనివాసరావు (చిన్న శ్రీను) నెల్లిమర్ల సమీపం మోయదా కొత్త బ్రిడ్జి వద్ద ఆటోని ఢీకొని తీవ్ర గాయాలైన వ్యక్తిని చూసి సహృదయంతో స్పందించారు. 108 కి కాల్ చేసి 108 వాహన వచ్చినంత వరకు దగ్గరుండి పర్యవేక్షించారు గాయపడిన వ్యక్తి గరివిడి మండలం గడ్డపువలస గ్రామానికి చెందిన బాలాజీ అనే వాలంటీర్ గా గుర్తించారు.

# దున్నపోతుకి అంగన్వాడీల వినతి పత్రం...

## ధర్నాకుమద్దతుగాజనసేన నాయకులు....

తగరపువలస జనవరి 2 మేజర్ న్యూస్...తగరపువలస అంబేద్కర్ కూడలిలో ఈరోజు అంగన్వాడీ వర్కర్లు యూనియన్ నాయకులు మూర్తి, నర్సింగరావు భారీగా చేపట్టిన నిరసన ర్యాలీలో మద్దతుగా భీమిలి జనసేన నాయకులు రాజు నవిరి పాల్గొని మాట్లాడుతూ అంగన్వాడీ వర్కర్లు తమ డిమాండ్ ల కోసం గత 22 రోజులుగా అలుపెరగని పోరాటంతో నిరసనలు, ధర్నాలు చేస్తున్నా సరే వైసిపి ప్రభుత్వం కనీసం స్పందించకపోవడం చాలా దారుణం, మంత్రి వర్గాల నాయకుల తీరుపై ఆవేదన వ్యక్తం చేసారు. ఈరోజు చేపట్టిన నిరసనలో దున్నపోతుకి వినతిపత్రం అనేలా విన్నూత కార్యక్రమంతో ఆనాడు జగనన్న ఇచ్చిన జీవో పత్రాన్ని నేడు అంగన్వాడీ లీడర్లు యూనియన్ నాయకులుతో కలిసి తగలబెట్టారు. ఈ నిరసనలో అంగన్వాడి ప్రాజెక్ట్ అధ్యక్షులు వెంకటలక్ష్మీ, కోశాధికారి కె. పద్మావతి, కార్యదర్శి శ్రీదేవి, కొవాడ లక్ష్మీ, సెక్టర్ లీడర్స్, కార్యకర్తలు, మరియు జనసేన 2 వార్డ్ నాయకులు నీలాపు శంకర్ రెడ్డి, జశ్వంత్, టిడిపి నాయకులు సదానంద్ స్వామి, అనిల్ మద్దతుగా ఈ ర్యాలీలో పాల్గొనారు.

# రఘు ఫార్మసీ కళాశాల లో మారక ద్రవ్యాలు పై అవగాహన



భీమునిపట్నం రూరల్, జనవరి 02, మేజర్ న్యూస్ : కమిషనర్ ఆఫ్ పోలీస్, విశాఖపట్నం సిటీ మరియు జాయింట్ డైరెక్టర్ స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో, విశాఖపట్నం జిల్లా వారి ఆదేశాల ననుసరించి భీమునిపట్నం మండలం దాకమర్రి గ్రామంలో గల రఘు ఫార్మసీ కళాశాల నందు విద్యార్థులకు మాదకద్రవ్యాలు సేవించడం వల్ల కలిగే అనర్థాలపై మరియు వాటిని కలిగి ఉంటే పడే శిక్షలపై అవగాహనా కార్యక్రమంను విశాఖపట్నం ఎస్. ఈ. బి. అసిస్టెంట్ ఎన్ఫోర్స్మెంట్ సూపరింటెండెంట్ కుమారి ఎమ్.వినీషా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విశాఖప.ట్నం ఎస్. ఈ. బి., డి. టి. ఎఫ్. ఇన్స్పెక్టర్ కె. సురేష్, భీమిలి ఎస్. ఈ. బి. స్టేషన్ ఇన్స్పెక్టర్ వి. రామకృష్ణ, ఎస్సైలు డి .పద్మావతి, కె .అనిల్ మరియు సిబ్బంది, కళాశాల ప్రిన్సిపాల్ డా.జగదీష్ పాండా మరియు ఇతర అధ్యాపకులు, కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాదక ద్రవ్యాలకు సంబంధించిన, ఇసుక అక్రమ రవాణా మరియు నాటుసారాయి కి సంబందించిన ఎలాంటి సమాచారమైనా టోల్ ఫ్రీ నెంబర్ 14500 కి తెలియచేయవచ్చని, ఫిర్యాదుదారుని వివరాలు గోప్యంగా ఉంచబడతాయని ఇన్స్పెక్టర్ వి. రామకృష్ణ తెలియచేసారు.

# తోపుడు బండితో బతుకు బండిని నిలబెట్టిన చిన్న శ్రీను సోల్జర్స్ అధ్యక్షురాలు సిరి సహస్ర



విజయనగరం టౌన్, జనవరి 2, మేజర్‌న్యూస్: విజయనగరం కనపాకలో తోపుడు బండితో బతుకు బండిని నిలబెట్టిన జిల్లా పరిషత్ చైర్ పర్సన్ వై.యస్.ఆర్ సి.పీ. జిల్లా అధ్యక్షులు మజ్జి శ్రీనివాస రావు కుమార్తె చిన్న శ్రీను సోల్జర్స్ అధ్యక్షురాలు సిరి సహస్ర (సిరమ్మ) స్థానిక కనపాక తారక రామారావు కాలనీలో నివాసముంటున్న రెడ్డి తవుడు గతంలో తమ ఇంటి మేడ పై నుండి పడి వెన్నుముక దెబ్బతిని అనారోగ్యంతో భాధపడుతూ చిన్న శ్రీను సోల్జర్స్ కార్యాలయానికి విచ్చేసి బతుకు తెరువు కోసం చిన్న శ్రీను సోల్జర్స్ అధ్యక్షురాలు సిరి సహస్ర ను సహాయం కోరారు. అత్యంత తొందరగా స్పందించి వారికి వ్యాపార నిమిత్తం ఒక తోపుడు బండిని, ఫ్యాన్సి స్టోర్ సామగ్రి అందించి వారి జీవితాల్లో వెలుగును నింపారు.తోపుడు బండిని మంగళవారం అందించారు. అనంతరం సిరి సహస్ర మాట్లాడుతూ జిల్లా ప్రజల కష్టాల్లో చిన్న శ్రీను సోల్జర్స్ ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటుందని జిల్లాలో ఇలా తోపుడు బండి ఇచ్చి పేద కుటుంబాలకు అండ నిలిచే ఏకైక సంస్థ చిన్న శ్రీను సోల్జర్స్ నిలుస్తుంది అని అన్నారు .ఈ కార్యక్రమంలో ఉప అధ్యక్షులు తోట వాసు, కార్యదర్శి జాకీర్ హుస్సైన్, రామకృష్ణ,శ్రీనివాస్,దక్షిణా మూర్తి,శివ ,జగదీష్,అభిరామ్,సాయి,జగన్ తదితర సభ్యులు పాల్గొన్నారు.

# సత్య సాయి సేవా ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో ఉచిత కళ్ళ జోళ్ల పంపిణీ

భీమునిపట్నం, జనవరి 02, మేజర్ న్యూస్ : స్థానిక మున్సిపల్ హై స్కూల్ 3 వ వార్డు భీమునిపట్నం నందు కళ్ళు తనిఖీ చేసిన పాఠశాల విద్యార్థులకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు చెట్టి సింహాచలం ఆధ్వర్యంలో సైట్ ఉన్న విద్యార్థులకు కళ్ళజోళ్ళు సత్య సాయి సేవ ఆర్గనైజేషన్ జోన్ ఫోర్ ఇంచార్జ్ సత్యసాయి, ఎంఎస్ఎస్ రావు మరియు లాయర్ కరుణాకర్ ఆధ్వర్యంలో మొహిసిన్ స్కూల్, హెల్త్ ఐ కేర్ ప్రాజెక్ట్, విశాఖ ఐ హాస్పిటల్ వారు రేవతి ,కౌశిక్, అను విద్యార్థులకు ఉచితంగా కళ్ళజోళ్ళు పంపిణీ చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో నయీమ్ సుజాత కుమారి అల్లాడ శ్రీనివాసరావు వెంకట్రావు రామకృష్ణ అశోక్ కేటీవి లక్ష్మి, రవికుమార్ మొదలైన ఉపాధ్యాయులు పాల్గొనిరి.

# తగరపువలస శ్రీకృష్ణ డిగ్రీ కాలేజీలో ఘనంగా ఫేర్వెల్ డే వేడుకలు




. తగరపువలస, జనవరి 2, మేజర్‌న్యూస్: తగర తగరపువలసలో శ్రీకృష్ణ డిగ్రీ కాలేజీలో ఫేర్వెల్ డే వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ యొక్క కార్యక్రమానికి ముఖ్య అతిథి గా భీమిలి జోనల్ కమీషనర్ బి రాము, విశ్రాంతి డి ఎస్ పి తమ్మినేని భాస్కరావు, విశ్రాంతి ప్రిన్సిపాల్ ఈశ్వరావు, మహోదయ జూనియర్ కాలేజీ కరస్పాండెంట్ జోగి నాయుడు, కేథరిన్ జూనియర్ కాలేజీ ప్రిన్సిపల్ కేకే నాయుడు, కోప్పల కృష్ణ, ఏ ఎమ్ జి ప్రిన్సిపాల్ జీవరత్నం, గవర్నమెంట్ స్కూల్ టీచర్ జి. సత్యనారాయణ పాల్గొన్నారు. శ్రీకృష్ణ డిగ్రీ కాలేజ్ చైర్మన్ మాట్లాడుతూ నియోజకవర్గంలో అనేక ప్రాంతాల్లో ఉన్న పేద మధ్యతరగతి కుటుంబాలకు చెందిన విద్యార్థులకు తక్కువ ఫీజులతో చదువును అందించడం తనకు ఎంతో సంతోషకరంగా ఉందని చెప్పారు. శ్రీకృష్ణ కాలేజీ విద్యార్థులు ఆంధ్ర యూనివర్సిటీ నిర్వహించిన ఫలితాలలో మొదటి స్థానంలో ఉత్తీర్ణత సాధించడంలో గర్వంగా ఉందని విద్యార్థుల పట్ల హర్షం వ్యక్తం చేశారు. జోనల్ కమిషనర్ బి రాము మాట్లాడుతూ విద్యార్థులు పట్టుదలతో ఆశయ సాధనకై కృషి చేయాలని తెలియజేశారు. విశ్రాంతి డీఎస్పీ తమ్మినేని భాస్కర్ రావు మాట్లాడుతూ శ్రీకృష్ణ డిగ్రీ కాలేజ్ లో చదువు తున్న విద్యార్థి విద్యార్థులను కష్టపడి చదివి తమ కుటుం బాలకు మరియు కాలేజీకి మంచి పేరు తీసుకురావాలని సూచించారు. రిటైర్డ్ ప్రిన్సిపల్ ఈశ్వర్ రావు మాట్లాడుతూ శ్రీకృష్ణ డిగ్రీ కాలేజీ విద్యార్థులకు క్రమశిక్షణతో కూడిన విద్యను అందించడంలో చైర్మన్ నర్సింగ్ రావు ను మరియు అధ్యాపకులను ఎంతగానో అభినందించారు. గవర్నమెంట్ స్కూల్ టీచర్ జి సత్యనారాయణ మాట్లాడుతూ శ్రీకృష్ణ డిగ్రీ కాలేజీ లో చదువుతున్న విద్యార్థులకు ప్రత్యేకంగా క్యాంపస్ ఇంటర్వ్యూ నిర్వహిస్తామని తెలియజేశారు. అనంతరం విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలలో పాల్గొన్నారు. ఈ ఫేర్వెల్ డే వేడుకల్లో కళాశాల వైస్ ప్రిన్సిపల్ చిట్టి రెడ్డి మరియు అధ్యాపకులు కళాశాల స్టాఫు పాల్గొన్నారు.

## వైఎస్సార్ పింఛను కానుక పంపిణీలో స్వల్ప మార్పు,,,,

### యంపిడివో సూర్యనారాయణ,,,,



**మక్కువ,జనవరి 2, మేజర్‌న్యూస్:** మన్యం జిల్లా మక్కువ మండలంలోని ఈ నెల ఒకతవ తేదీ నుండి పంపిణీ జరగాల్సిన వైఎస్ఆర్ పింఛన్లులో స్వల్ప మార్పు జరిగినట్లు యంపిడివో సిహెచ్ సూర్యనారాయణ ఓ ప్రకటనలో తెలిపేరు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒకటవ తేదీనుండి పింఛన్లు పంపిణీ చేయాల్సి ఉండగా! రాష్ట్ర ప్రభుత్వం రూ 250/-లు చొప్పున అంచెలంచెలుగా పెంచుతూ వస్తున్న నేపథ్యంలో జనవరి నెలలో పెంచిన పించను కలిపి యిస్తున్నందున! ముఖ్యమంత్రి జగన్మోహన్రెడ్డి కాకినాడలో 3 వ తేదీన అట్టహాసంగా లాంచ్ చేయడంతో ఈ నెల 4 వ తేదీనుండి నూతన పింఛన్లు రూ 2750/-లు నుండి రూ 3000/-లు వరకు పెంచిన పింఛన్ల పంపిణీ కార్యక్రమం జరుగుతుంధన్నారు. ఇదిలావుండగా మండలంలో అన్ని సచివాలయాల పరిధిలో పింఛన్లను పంపిణీ 5 వ తేదీ నుండి 8 వ తేదీ వరకు జరుపబడునని అన్నారు. ఈ లోపు ఎటువంటి పింఛన్లు పంపిణీ జగదని, ఎవ్వరూ ఆందోళన పడాల్సిన పనిలేదని, అపోహలు కూడా గురికావద్దని అన్నారు. ఎప్పటిలాగే ఆయా గ్రామాల వాలంటీర్ల ద్వారా యింటి వద్దకే పింఛను అందజేస్తారా ని తెలిపారు. ఈ విషయాన్ని ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపిటిసీలు గమనించి లబ్ధిదారులుకు తెలియజేయాలనీ సూచించారు.

## ఒంటి కాళ్లపై నిలబడి అంగన్వాడీలు వినూత్నంగా నిరసన



**బాడంగి, జనవరి 2, మేజర్ న్యూస్:** బాడంగి అంగన్వాడి ప్రాజెక్టు పరిధిలో గల బాడంగి తెర్లాం మండలాల అంగన్వాడి కార్మికులు అంతా బాడంగి మెయిన్ రోడ్డు పై గల సమ్మె శిబిరం వద్ద సిఐటియు ఆధ్వర్యంలో అంగన్వాడి సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కారం చేయాలని కోరుతూ చేస్తున్న సమ్మె 22వ రోజు కూడా కొనసాగించారు మంగళవారం ఈ సమ్మె శిబిరంలో అంగన్వాడి కార్మికులంతా ఒంటి కాళ్లపై నిలబడి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి నమస్కారం చేస్తూ చాలీచాలని జీతాలతో బ్రతుకు బండిని నడపలేమని ప్రభుత్వం జీతాలు పెంచాలని కోరుతూ వినూత్నంగా నిరసన తెలిపారు సిఐటియు నాయకులు బాడంగి ఐసిడిఎస్ ప్రాజెక్ట్ అంగన్వాడి యూనియన్ అధ్యక్షురాలు సిహెచ్ రమణమ్మ తదితరులు ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వం అంగన్వాడీ కార్యకర్తలు కు ప్రభుత్వం కనీస వేతనం 26 వేల రూపాయిలు కు పెంచాలని జీతంలో సగం పెన్షన్ ఇవ్వాలని గ్రాడ్యుటి కల్పించాలని ప్రభుత్వ సంక్షేమ పథకాలన్నీ అంగన్వాడీ కార్యకర్తలకు వర్తింపజేయాలని తదితర అంగన్వాడీ కార్యకర్తల న్యాయమైన డిమాండ్లన్నీ ప్రభుత్వం పరిష్కారం చేసేంతవరకు నిరవధిక సమ్మెను కొనసాగిస్తామన్నారు ఈ కార్యక్రమంలో వారితోపాటు సిఐటియు వ్యవసాయ సంఘం ప్రధాన కార్యదర్శి గోపాల్ తదితరులు పాల్గొన్నారు

## దున్నపోతుకి వినతి పత్రం ఇస్తూ అంగన్వాడీలు నిరసన



**సీతంపేట, జనవరి 2, మేజర్‌న్యూస్:** సీతంపేట ఐటిడిఎ ఎదుట 22వ రోజు నిరవధిక సమ్మె సందర్భంగా దున్న పోతులకి వినతి పత్రం ఇవ్వడం జరిగింది.వెంటనే అంగన్వాడీ ఉద్యోగుల డిమాండ్లు పరిష్కరించాలని అన్నారు,ఈ కార్యక్రమంలో అంగన్వాడీ ప్రాజెక్టు కమిటీ అధ్యక్ష కార్యదర్శులు ఎ.పార్వతి,ఎ.దర్మమి,సిఐటియు మండల కార్యదర్శి ఎం.కాంతారావు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## టిటికుపాయి లో జగనన్న ఆరోగ్య సురక్ష -2



సీతంపేట జనవరి 2మేజర్ న్యూస్ :జగనన్న ఆరోగ్య సురక్ష 2 కార్యక్రమం సీతంపేట మండలం లోని టిటుకుపాయి లో మంగళవారం ప్రారంభం అయ్యింది . డిప్యూటీ డైప్యూటీ డి ఎం అండ్ హెచ్ ఓ విజయ్ పార్వతి , ఎంపీపీ ఆదినారాయణ ఎంపిడిఓగీతాంజలి ఈ ఓ పి ఆర్ డి సత్యం , సిడిపి ఓ రంగలక్ష్మి దోనుబాయ్ వైద్యధికారి బానుప్రతాప్ లు పాల్గొన్నారు.టిటికుపాయి, మానా పురం సర్పంచ్ లు చేతుల మీదగా కొత్త ఆరోగ్యశ్రీ కార్డ్ పంపిణీ కూడా జరిగింది. 5 లక్షల నుంచి పెంచి 25 లక్షలకు కొత్త ఆరోగ్యశ్రీ కార్డు వలన లబ్ధి చేకూరుతుందని ఎంపిడిఓ గీతాంజలి తెలిపారు. అనంతరం దోనుబాయ్ సచివాలయకేంద్రాన్ని ఎంపిడిఓ గీతాంజలి సందర్శించారు. అర్హులకు ఆరోగ్యశ్రీ కార్డులు పంపిణీచేశారు. సచివాలయం ఉద్యోగులు పాల్గొన్నారు.

## ఈ నెల 6 న వేలంపాట

### విస్తరణాధికారి దేవకుమార్



మక్కువ,జనవరి2,మేజర్ న్యూస్:ఈ నెల 6 న ఉదయం 11 గంటలకు వేలంపాట వేయునున్నట్లు మండల పంచాయతీ విస్తరనాధికారి పి దేవకుమార్ ఓ ప్రకటనలో తెలిపేరు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని శంబర గ్రామంలో ఎన్నో యేండ్లు చరిత్ర కలిగి భక్తుల కొంగుబంగారం, కోరిన కోర్కెలు తీర్చే కల్పవల్లీ అయిన శ్రీ శంబర పోలమాంబ జాతరకు సంబందించిన బైక్ పార్కింగ్, ఆటో పార్కింగ్, కారు పార్కింగ్, శంబర గ్రామ పంచాయతీ పరిధిలో పెట్టుకొనే దుకా ణాలు, సర్కస్లు పెట్టుకొనే వారి నుండి ఆశీలు వసూల్ చే యునందుకు గాను గ్రామ పంచాయతీ భవనము వద్ద వేలం పాట నిర్వహించబడునని, సదరు వేలం పాటకు ఆసక్తి కలిగిన వారు అందరూ పాల్గొన్నవలసినదిగా కోరడమైనధన్నారు.

# మాజీ డిసిఎంఎస్ దిగజారుడు చర్యలు..

### లక్షలు విలువైన కంటెయినార్ షాప్ ధ్వంసం..?
### లోకల్ రౌడీ గ్యాంగ్ లతో ఆక్రమణ దారులు సూపారీ డీల్...! డి. ఎస్పీ కి పిర్యాదు..
### గ్యాంగ్ లో ఆడవారి ని పెట్టి రచ్చ చేసి కేసులు పెట్టే యోచన..!
### చదువు సంధ్య లేని వారికి ఇలాంటి ఆలోచనలే వస్తాయి బాధితుడు..

కంచిలి (మేజర్ న్యూస్) : కంచిలి మండలం అంపురం హైవే పై గల సర్వే నెంబర్ 116 భూమి రోజుకో కొత్త వివాదం రూపుదిద్దు కుంటుంది. వాస్తవానికి సదరు భూమి ప్రభుత్వ పోరంబోకు అయితే 1989 సమయం లో కొంతమంది నిరుపేదలకు భూమి ని షెడ్యూల్,బి.సి కులస్తులగు బడియా రాములమ్మ, బడియా రవణమ్మ, అనుపోజు లక్ష్మి అనువారికి డి పట్టా ఇచ్చారు. సుమారు ఎ.2.30 సెంట్లు ఇచ్చారు. అయితే డి పట్టా పొందిన వారందరు మరణించి సదరు భూమి వారి వారసుల అనుభవం లో వుంది. అయితే అనుపోజు లక్ష్మి అను ఆమెకు వారసులు ఎవరు లేకపోవడం తో ఆమె కు చెందిన ఎ. 1.12 సెంట్లు భూమి పై మొదటి నుండి కన్నేసిన మాజీ డి సి ఎం ఎస్ చైర్మన్ చల్లా దేవరాజు మెల్లగా సదరు భూమి ఆక్రమించి అక్కడ అక్రమంగా తన రాజకీయ పలుకుబడి ని ఉపయోగించి షాపింగ్ కాంప్లెక్స్ కట్టారు. అసైండ్ రికార్డ్ 22ఏ లో రెవిన్యూ రూల్స్ కి వ్యతిరేకంగా గజిటెడ్ ర్యాంక్ లో ప్రభుత్వ ఉద్యోగం చేస్తున్న తన తమ్ముడు పేరుతో అండంగల్ వచ్చేలా చేసుకుని ఇతరులకు చెందిన భూమి ని కూడ వదల కుండా ఆక్రమణ కి పాల్పడుతున్నారు.ఈ క్రమంలో బడియా నాగేశ్వరావు చెందిన లక్షల విలువ చేసే దుకాణంను, కంటెయినర్ ను కొంతమంది లోకల్ రౌడీలను పెట్టి నష్ట పరచగా అతను కాశీబుగ్గ డి.ఎస్పీ ని ఆశ్రయించి ఆస్తి నష్టం చేసి బెదిరించిన వారిపై అట్రాసిటీ, ఇతర చట్టాల ప్రకారం చర్యలు తీసుకోవలసిందిగా కోరారు. ఏది ఏమైనా 22ఏ రికార్డు మార్చి వేయడం, సంబదించిన ఆధారాలు కాల్చివేయడం, అధికార పార్టీ వాళ్ళు అయితే చాలు జాబ్ రిస్క్ వంటివి చేసి అక్రమార్కులకి కొమ్ము కాయడం మిక్కిలి ఆశ్చర్యానికి గురిచేస్తున్నట్టు పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.



## ఆడువారకై దిశ యాప్... దిశ డి ఎస్ పి. హర్షిత



పార్వతిపురం రూరల్ జనవరి 2 (మేజర్ న్యూస్): నేటి సమాజంలో మహిళలపై జరుగుతున్న ఘోరాలు, దాడులు, అత్యాచారాలను నియంత్రించేందుకే రాష్ట్ర ప్రభుత్వం దిశ చట్టాన్ని అత్యంత పటిష్టంగా అమలు చేస్తుందని, ఈ విషయాన్ని తెలుసుకొని ప్రతి అబల దిశ యాప్ ను వారి వారి ఫోన్లను ఉంచాలని ,ఇది ప్రమాదం జరిగిన సమయంలో ఎంతో దోహదపడుతుందని దిశ చట్టం ఎస్సై లావణ్య అన్నారు. మంగళవారం పట్టణంలో గల ప్రభుత్వ పాఠశాలలోని బాలికలకు దిశ చట్టంపై అవగాహన కల్పించారు. దిశా చట్టం హెచ్ సి లావణ్య ఈ సందర్భంగా బాలికలతో మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ దిశ చట్టం గురించి తప్పనిసరిగా తెలుసుకోవాలని, నేటి సమాజంలో మహిళలపై జరుగుతున్న దాడులు అత్యాచారాలు అరికట్టేందుకు ఇది ఎంతగానో దోహదపడుతుందన్నారు. ఒంటరిమహిళలకు సైతం దిశా చట్టం శ్రీరామరక్షగా ఉపయోగపడుతుందని ఈ సందర్భంగా ఆమె పేర్కొన్నారు. మహిళలపై ఏవైనా అసంఘిక శక్తులు పనిచేసిన వారి ఆటలు కట్టేందుకు కేసును చేదించేందుకు దిశా చట్టం శాఖ పరంగా తమకు ఎంతో దోహదపడుతుందని, ఈ విషయంలో మహిళలు శ్రద్ధచూపి అవగాహన చేసుకుని వారి వారి సెల్ఫోన్లో యాప్ను డౌన్లోడ్ చేసుకొని కష్టకాలంలో ఉపయోగించాలని కోరారు.

## ప్రజా అభ్యర్థి సిరిపురం నూతన వేడుకల్లో వైసీపీ, దేశం నాయకులు



కొత్తూరు జనవరి 02( మేజర్ న్యూస్ ) పాతపట్నంనియోజకవర్గం నుంచి స్థానిక వ్యక్తిగా రాజకీయఆరంగ్రేటం చేసిన ప్రజా అభ్యర్థి సిరిపురం తేజేశ్వరరావు నిర్వహించిన నూతన సంవత్సరంవేడుకలకు పెద్ద ఎత్తున దేశం, వైసీపీ కార్యకర్తలుతరలి రావడం విశేషం. ఆయన రాజకీయ ఆరంగ్రేటంచేసిన తర్వాత ఈ సంవత్సరం వేడుకలు రెండవది.గత ఏడాది కంటే ఈ ఏడాది అనూహ్యంగా నాయకులు కార్యకర్తలు పార్టీలకతీతంగా శుభాకాంక్షలు తెలియ జేయడానికి హాజరు కావడంవిశేషం.రెండు పార్టీల్లో వర్గపోరాటం చోటు చేసుకొన్నందున అధికార ప్రతిపక్ష పార్టీలకు చెందినగ్రామస్థాయి కార్యకర్తలు పెద్ద సంఖ్య లో సిరిపురం కుశుభాకాంక్షలు తెలియజేయడం గమనార్హం.నియోజకవర్గంలో ప్రజా సంకల్ప యాత్ర, గ్రామ పెద్దలను కలుద్దాం వంటి కార్యక్రమాలు చేపట్టి ప్రజలకు దగ్గ రయ్యారు. స్థానికుడు ప్రజాప్రతినిదైతే స్థానిక సమస్యలు పై అవగాహన ఉంటుందన్న ఆలోచన ప్రజల్లోనికి తీసుకొని వెళ్లడం లో కొంత మేరకు సఫలీని చెప్పవచ్చు.తన ప్రచారంలో పాతపట్నం అభివృద్ధి కి పంచసూత్రల కార్యక్రమాన్నిప్రజల ముందుకు తీసుకొని వెళ్లారు.విద్యవైద్య రంగాలలో మౌలిక వసతులు కల్పించి అగ్రగామిగానిలపడం, యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలుకల్పన, పోటీ ప్రపంచంలో తగినట్లు ఉద్యోగావకాశాలుకోసం అత్యాధునిక నైపుణ్యాభివృద్ధి కేంద్రాలు ఏర్పాటు చేయడానికి కృషి చేస్తానని పంచ సూత్రకార్యక్రమంలో పేర్కొన్నారు.రైతుల ఆదాయం పెంపొందించేందుకు వ్యవసాయ ఆధారిత పరిశ్రమలు ఏర్పాటు పంట ఉత్పత్తులకు మార్కెట్విలువ పెంచేందుకు ఏర్పాట్లు కృషి చేస్తామన్నారు.నియోజకవర్గం వర్గంలో సాగునీటి వనరుల పై చిన్ననీటి తరహా ప్రాజక్టులు నిర్మాణం చేపట్టడానికి కృషిచేస్తామన్నారు.నియోజకవర్గం లో ఉన్న చిట్ట చివరగ్రామానికి సాగునీరు అందించేలా ప్రభుత్వం పోరాడుతామని తన మేనిపెస్టో లో వెల్లడించడంగమనార్హం. ప్రచారం ప్రారంభం నుండి పార్టీలతీతం గా అందరిని కలుస్తూ అనగారిన నియోజక వర్గంఅభివృద్ధి చేసేందుకు తనకు ఒకసారి అవకాశం ఇవ్వాలని కోరుతూ ప్రజల మద్దత్తు కోసం కృషి చేస్తున్న సిరిపురం కు నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలియ జేయడానికి అత్యధిక సంఖలో జనం హాజరు కావడం ఆయనకు శుభ పరిణామమే.

## కలమట వేసిన బ్యానర్లలో కూన రవి అవుట్

### తారా స్థాయికి చేరిన పాతపట్నం దేశం వర్గ పోరు.
### పార్లమెంట్ పార్టీ అధ్యక్షునితో విభేదాలే కారణమా !



కొత్తూరు జనవరి 02, మేజర్‌న్యూస్:నూతన మరియు సంక్రాంతి శుభాకాంక్షలు తెలుపుతూ పాతపట్నం మాజీ ఎమ్మెల్యే కలమట వెంకటరమణ ,మరియు ఆయన అనుచరులు వేసిన బ్యానర్లలోదేశం పార్టీ శ్రీకాకుళం పార్లమెంట్ నియోజకవర్గంఅధ్యక్షులు కూన రవికుమార్ ఫొటో లేకపోవడం నియోజకవర్గం లో చర్చనీయాంశం గా మారింది. మాజీ ఎమ్మెల్యే కలమట వెంకటరమణ పార్లమెంట్అధ్యక్షుని ఫొటో లేకుండా వేయడంపై ఇటీవల తలెత్తినవిభేదాలే కారణమని తెలుస్తోంది.పాతపట్నంటిక్కెట్ ఆశిస్తున్న సామాజిక వేత్త , సీనియర్ నాయకులు మామిడి గోవిందరావు కు తెర వెనుక కూన రవి మద్దత్తు ఇస్తున్నారని ఆరోపణలు విన్పిస్తున్నాయి.పాతపట్నం నియోజకవర్గం దేశం వర్గ పోరులో వచ్చే సార్వత్రిక ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ భవిష్యత్తు లో పుట్టి మునిగిపోయే ప్రమాదం ఏర్పడవచ్చునన్న అభిప్రాయం సర్వత్రా వినిపిస్తోంది.ఇది ఇలా వుండగా ఇటీవల కొత్తూరు మండలం కుంటిభద్ర గ్రామం అమ్మవారి పండగలు జరిగినప్పుడు దేశం సీనియర్ నేత ఆగతముడి బైరాగినాయుడు ఇంటికి శ్రీకాకుళం పార్లమెంట్ నియోజకవర్గం అధ్యక్షులు ఆమదాలవలస నియోజకవర్గం దేశం పార్టీ ఇంచార్జి కూన రవికుమార్ పరామర్శించడానికి కుంటిభద్ర వెళ్లారు.అదేసమయం లో మాజీ ఎమ్మెల్యే కలమట అనుచరులు వెళ్లలేదని అప్పట్లో విమర్శలు వచ్చాయి ఈ మధ్య ఆకులతంపర సర్పంచ్ నాగల్ల అప్పన్న తల్లి చని పోయినప్పుడు పార్లమెంట్ నియోజకవర్గంఅధ్యక్షునిగా కూన రవికుమార్ పరామర్శించడానికి ఆకులతంపర వెళ్ళేటప్పుడు కలమట అనుచరులను ఆకులతంపర వెళ్లకుండా అడ్డు కొన్నారని ఆరోపణలు అప్పట్లో విన్పించాయి.ఆ తర్వాత నూతన సంవత్సరం మరియు సంక్రాంతి శుభాకాంక్షలు తెలుపుతూ మాజీ ఎమ్మెల్యే వేసినబ్యానర్లలో శ్రీకాకుళం పార్లమెంట్ నియోజకవర్గందేశం పార్టీ అధ్యక్షులు కూన రవికుమార్ ఫొటోవేయకపోవడం నియోజకవర్గంలో చేర్చానీయాంశంగా మారింది.ఈ సంఘటన ను కొంతమంది దేశంనేతలు కూన రవికుమార్ దృష్టికి తీసుకొని వెళ్లినట్లుసమాచారం. రాష్టం లో తెలుగు దేశం పార్టీ కివిజయవకాశాలు ఉన్నట్లు కొన్ని సర్వే సంస్థలుప్రకటిస్తున్న తరుణం లో పాతపట్నం తెలుగుదేశం లో వర్గపోరు తారా స్థాయికి చేరడం తో %జ%పార్టీ మనుగడకు నష్టం కలిగే అవకాశాలు ఉన్నాయని పలువురు

## సీఎం జగనన్నే మా నమ్మకం : ఎమ్మెల్యే శంబంగి వెంకట చినప్పలనాయుడు

రామభద్రపురం, జనవరి 2, మేజర్‌న్యూస్: పేద ప్రజల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తూ పేదరిక నిర్మూలనే ధ్యేయంగా పనిచేస్తున్న ముఖ్యమంత్రి జగనన్నే మా నమ్మకం అని స్థానిక శాసనసభ్యుడు శంబంగి వేంకట చినప్పలనాయుడు అన్నారు.మంగళవారం ఉదయం స్థానిక మండల కేంద్రంలోని వైకాపా కార్యాలయంలో జరిగిన మండల వైకాపా పార్టీ కార్యవర్గ సమావేశంలో ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ నవరత్నాల పేరిట సంక్షేమ పథకాలు అవినీతికి తావులేకుండా పేద ప్రజల ముంగిటకు చేరే విధంగా చేసి దేశంలోనే ఏ రాష్ట్రంలోనూ లేని విధంగా మన రాష్ట్రంలో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ముఖ్యమంత్రి జగన్ ఒక్కరేనని కొనియాడారు.14ఏండ్లు ఈ రాష్ట్ర ముఖ్యమంత్రిగా పని చేసిన చంద్రబాబు ఈ సంక్షేమ పథకాలు అమలును తట్టుకోలేక రాష్ట్రాన్ని అప్పులు పాలు చేస్తున్నాడని, ప్రతీ తలమీద రెండు లక్షల రూపాయలు అప్పు ఉందని అంటూ మరో శ్రీలంక అవుతుందని ఎద్దేవా చేసిన ఆయన తన మేనిఫేస్టోలో హామీలను ఇస్తున్నారని మరి వాటిని ఎలా అమలు చేస్తారని ప్రశ్నించారు.మరి ప్రజలు గత అనుభవాల దృష్ట్యా చంద్రబాబును ఎలా నమ్ముతారని అన్నారు. సచివాలయం వ్యవస్థ ద్వారా వాలంటీర్లను పెట్టి మధ్య దళారీ వ్యవస్థ లేకుండా నేరుగా లబ్ధిదారుల ఖాతాలలో జమ చేస్తున్న ముఖ్యమంత్రి జగన్ ఒక్కరే నని అన్నారు.పేదల ఆర్థిక స్థితి గతులు మారడమే కాకుండా కొనుగోలు శక్తి పెరిగిందని చెప్పారు. దేశంలో మిగతా రాష్ట్రాల ముఖ్యమంత్రులు మన రాష్ట్రంలో అమలవుతున్న ఈ పథకాలను తమ తమ రాష్ట్రాల్లో అమలు చేయాలని చూడడం మనకు గర్వకారణం అని అన్నారు. నేను మంచి చేస్తేనే నాకు ఓటు వేయండనే ధమ్మున్న ముఖ్యమంత్రి జగన్ అని, అతనే మా నమ్మకం అని అన్నారు.వచ్చే ఎన్నికల్లో అందరం కలిసి పనిచేసి జగనన్నని ముఖ్యమంత్రిగా చేయాలని విజ్ఞప్తి చేసారు.మండల పార్టీ నూతన కార్యవర్గంలో ఎన్నికైన అందరూ ఎవరి గ్రామాల్లో వారు ఐకమత్యంగా పనిచేసి ముఖ్యమంత్రి పథకాల ను ప్రచారం చేయడంతో పాటు ప్రతిపక్షాల దుష్ప్ర చారాలను ఖండిస్తే ప్రజలు మన వెంటే ఉన్నారని తెలిపారు.మండలంలో గత ఎన్నికల్లో బలమైన ఓటు బ్యాంకు ఉన్న చొక్కాపు, అప్పికొండ కుటుంబాలు తెలుగుదేశం పార్టీలో ఉన్నప్పటికీ రాజుల మీద వ్యతిరేకతతో ప్రజలు నాకు మద్దతు తెలిపారని, నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉండి సేవ చేస్తున్న ఆ రెండు కుటుంబాలు, సీనియర్ కార్య కర్తలు, వైకాపా అభిమానులు ఇప్పుడు మనతోనే ఉన్నారు కాబట్టి చిన్న చిన్న విభేదాలు వీడి అందరం ఐక్యంగా పనిచేస్తే మన విజయం తధ్యమని,ఈ మండలంలో సుమారు 10వేల ఓట్ల మెజారిటీ వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. పొరపాటున మనలో ఉన్న చిన్న చిన్న సస్యలుపై అలిగి తెదేపాకు మద్ధతు ఇస్తే అందరూ నష్టపోతారని అన్నారు.మరలా రాష్ట్రంలో మన ప్రభుత్వం ఖాయమని అందరూ మన నియోజకవర్గంలో కష్టపడి పని చేయాలని కోరారు. నాకు టికెట్ రాదని ప్రచారం చేస్తున్న వాళ్ళు పదవుల్లో ఉన్నప్పుడు పేదలకు చేసిన కార్యక్రమాలు ఏమిటో చెప్పాలని, మంత్రిగా నియోజకవర్గంలో చేసిన అభివృద్ధి ఏమిటో చెప్పాలని డిమాండ్ చేశారు. 2019లో జగన్ ముఖ్యమంత్రిగా ఆయన సహకారంతో ఒక్క రామభద్రపురం మండలంలోనే సంక్షేమ పథకాలు అమలుతో పాటు 13 కోట్లు అభివృద్ధి కార్యక్రమాలు చేసామని ఓటు అడిగే హక్కు మనకే ఉందని, గడపగడపకు ప్రభుత్వం కార్యక్రమంలో నియోజకవర్గంలో అన్ని గ్రామాల గడపలకు వెళ్ళానని ప్రజల ఆదరాభిమానాలు ఉన్నావని అన్నారు. మండల నూతన కార్యవర్గం పరిచయ కార్యక్రమంలో అందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

మండల పార్టీ అధ్యక్షుడు అప్పికొండ లక్ష్మునాయుడు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో స్థానిక మండల పరిషత్ అధ్యక్షుడు చొక్కాపు లక్ష్మణరావు, జెడ్పీటీసీ సభ్యురాలు అప్పికొండ సరస్వతమ్మ, రాష్ట్ర బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ రాయలు, మండల పరిషత్ ఉపాధ్యక్షుడు బెల్లాన ప్రసాద్, జేసియస్ కన్వీనర్ చింతల సింహాచలం నాయుడు, సీనియర్ నాయకులు కటికి చిన్నారావు,దర్రు పైడిరాజు పువ్వల నారాయణరావు, పెద్దింటి పైడిపునాయుడు,వర్రి శివుడు, తాట్రాజు రామక్రిష్ణ, సింగనపల్లి త్రినాథరావు, రౌతు తౌడు,బొడ్డు ప్రకాష్, కనిమెరక గణేష్ రావివలస సర్పంచ్ కుమారి, తదితరులు పాల్గొన్నారు.

## పరిశుద్ధమైన ప్రభువు యేసయ్య.... ఎమ్మెల్యే



పార్వతీపురం రూరల్ జనవరి 2 (మేజర్ న్యూస్): ఈ లోకానికి పరిశుద్ధం తీసేందుకు వచ్చిన ప్రభువు యేసయ్యని ఆయన రక్తంతో ఈ లోకం పరిశుద్ధం చేయబడిందని ఎమ్మెల్యే జోగారావు అన్నారు. పట్టణంలోని 25 వ వార్డులో జరిగిన క్రిస్మస్ వేడుకల్లో ఆయన మంగళవారం పాల్గొన్నారు స్థానిక కౌన్సిలర్ సుధీర్ ఆధ్వర్యంలో ఈ వేడుకలు ఘనంగా జరిగాయి బాల యేసు మందిరంలో వేడుకలు జరగా ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే వార్డు ప్రజలకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేస్తూ యేసయ్య యొక్క గొప్పతనాన్ని వివరించారు.పేద ఒంటరి మహిళలకు తన చేతి డబ్బులతో చీరలు నిత్యవసర సరుకులు పంపిణీ చేశారు. ప్రతి ఒక్కరూ యేసు యొక్క మహిమను, ఆయన గొప్పతనాన్ని తెలుసుకొని బైబిల్ యొక్క విశిష్టతను చదవాలని కోరారు. ప్రభుత్వపరంగా అన్ని వార్డుల్లో సంపూర్ణ అభివృద్ధి చేశామని రానున్న ఎన్నికల్లో కూడా ప్రజలు ప్రభుత్వానికి అండగా నిలబడాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రజలకు కోరారు.

## బాధ్యత రైతు కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే



పార్వతీపురం రూరల్, జనవరి 2, మేజర్‌న్యూస్: మండలంలోని పెద్ద బండపల్లి గ్రామానికి చెందిన రొంపిల్లి తవిటి నాయుడు వరి ధాన్యం కుప్పలను గుర్తుతెలియని వ్యక్తులు అగ్గిపెట్టడంతో బాధ్యత రైతును మంగళవారం ఎమ్మెల్యే పరామర్శించారు. సంఘటన జరిగిన ప్రాంతానికి వెళ్లి బాధితులతో మాట్లాడి ధైర్యాన్ని నింపారు. తక్షణమే జరిగిన నష్టం పై నివేదిక సిద్ధం చేసి ఇవ్వాలని, ఈ విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి రైతు కుటుంబాన్ని ఆదుకుంటామని హామీ ఇచ్చారు . తనవంతుగ తనవంతుగా ఎమ్మెల్యే కొంత నగదును బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం అందించారు.ఆయనతోపాటు గ్రామ సర్పంచ్ వైసీపీ నాయకులున్నారు.

# క్రీడలతో నూతనోత్సాహం

### మూడు సచివాలయాల పరిధిలో ఆడుదాం ఆంధ్ర క్రీడలు
### : క్రీడా పోటీల్లో పాల్గొన్న ఎంపీడీవో రాధిక

పూసపాటిరేగ : క్రీడలు శారీరిక ఆరోగ్యాన్ని కాకుండా నూతనోత్సాహాన్ని అందిస్తుందని ఎంపీపీ మహంతి కళ్యాణి అన్నారు. మండలంలోని కొప్పెర్ల, తిప్పలవలస, చింతపల్లి 2 సచివాలయాల పరిధిలో ఆడుదాం ఆంధ్ర క్రీడ పోటీలు మంగళవారం జరిగాయి. ఈ పోటీలను ఎంపీపీ మహంతి కళ్యాణి అధికారులు, ప్రజా ప్రతినిధులతో కలిసి లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీపీ కళ్యాణి మాట్లాడుతూ విద్యార్థులకు చదువు ఎంత ముఖ్యమో ఎదిగే వయసులో శారీరిక దారుధ్యానికి క్రీడలు కూడా అంతే ముఖ్యమని అన్నారు. గత తెదేపా ప్రభుత్వంలో ప్రభుత్వ పాఠశాల గాని, క్రీడా మైదానాలు గాని వంటి సదుపాయాలు ఉండేవి కావని ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చాక ప్రభుత్వ పాఠశాలలో నందనవనంగా మారి ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా కార్పొరేట్ విద్యను అందిస్తున్నట్లు తెలిపారు. చిన్నతనం నుంచే విద్య విద్యార్థులకు క్రీడల్లో విద్యార్థులకు ప్రాధాన్యత ఇవ్వాలన్న ఉద్దేశంతో ఆడుదాం ఆంధ్ర క్రీడలకు ప్రాధాన్యం ఇస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జేసీఎస్ మండల కన్వీనర్ మహంతి శ్రీనివాసరావు, మండల వైస్ ఎంపిపి చంటిరాజు, మండల వైకాపా ఉపాధ్యక్షులు పుప్పాల లక్ష్మీనారాయణ, జడ్పిటిసి ప్రతినిధి, మహంతి జనార్ధన రావు, కొప్పెర్ల సర్పంచ్ శంక బత్తుల సత్తిబాబు, లంకలపల్లి రాజారావు తదితరులు పాల్గొన్నారు.



## మా ఆకిలి కేకలకు విముక్తి లేదా..!

రామభద్రపురం, జనవరి 2, మేజర్‌న్యూస్:: స్థానిక మండల కేంద్రంలో గత 20రోజులుగా నిర్వహిస్తున్న అంగన్వాడీల నిరసన శిబిరం వద్ద మీరే మాకు దిక్కు అని ముఖ్యమంత్రి జగన్, విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ,వైద్య ఆరోగ్య శాఖ మంత్రి విడుదల రజని,స్త్రీ,శిశు సంక్షేమ శాఖ మంత్రి ఉషశ్రీ చరణ్ లను వేడుకుంటూ విజ్ఞప్తి చేస్తూ నిరసన కార్యక్రమం చేపట్టారు.మంగళవారం ఉదయం స్థానిక శిబిరం వద్ద సిఐటియు మండల కార్యదర్శి బలస శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి,ఆయా మంత్రుల ముఖ చిత్రాలను కొందరు ధరించి కూర్చోగా మిగతా వారు మీరే మాకు దిక్కు మా సమస్యల పరిష్కారానికి స్పందించండి అని విజ్ఞప్తి చేస్తూ నిరసన తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానిక అంగన్వాడీల నాయకులు రాధ,కళావతి,లక్ష్మి రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

